

KADILIMCHE VAARTHA Telugu daily


కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా అన్నమయ్య జిల్లా : సంపుటి : 251 శనివారం 31 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar



కృష్ణ-గోదావరి బేసిన్ వివాదంపై కీలక నిర్ణయం

- మధ్యవర్తిగా జస్టిస్ దేశాయ్ నియామకం
- ఇరుపక్షాల అంగీకారంతో నిర్ణయం
- పరిష్కారానికి నిపుణుల సహకారం
- మధ్యవర్తిత్వానికి పూర్తి సహకారం
- నాలుగు వారాల తర్వాత సమీక్ష
- విచారణ నిలిపివేతకు గతంలో నిరాకరణ

యూపీలో మళ్లీ బీజేపీదే అధికారం



- యూసీసీ అమలు చేస్తాం
- 30 ఏళ్ల వరకు ఎస్పీకి అధికారం లేదు
- రామభక్తులపై కాల్పులను గుర్తుచేసిన షా
- ఓటు చోరీపై చర్చకు సిద్ధం
- యూసీసీపై దేశవ్యాప్త చర్చ



1న పుర పోలింగ్‌కు కట్టుదిట్టమైన భద్రతా

- 36,351 మందితో బందోబస్తు
- 12,244 కేంద్రాల్లో 1న ఉదయం 7 గంటల నుంచి పోలింగ్
- 1.03 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు

అమరావతి

నవంబర్ 1న జరగనున్న వంద పట్టణ స్థానిక సంస్థల పోలింగ్‌కు రాష్ట్ర ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తోంది. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా రాష్ట్రవ్యాప్తంగా 36,351 మంది పోలీసు సిబ్బందిని మోహరిస్తోంది. పోలీసు సిబ్బందితో పాటు డ్రోన్లు, సీసీ కెమెరాలు, వీడియో గ్రాఫర్ల ద్వారా నిరంతర నిఘాకు చర్యలు తీసుకుంటున్నారు. వివిధ జిల్లాల్లో 671 పోలింగ్ కేంద్రాలను అత్యంత సున్నితమైనవిగా గుర్తించి వాటి వద్ద 3,355 మందితో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. మరో 1,233 సున్నిత కేంద్రాల కోసం మరో 4,943 మందిని సిద్ధం చేస్తున్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని - మిగతా3లో

తుపాను బాధితుల కష్టం తెలుసు..

ప్రతి ఒక్కరినీ ఆదుకుంటాం

- సీఎం చంద్రబాబు భరోసా
- పశ్చిమగోదావరి జిల్లాలో సీఎం చంద్రబాబు రెండో రోజు పర్యటన
- తుపాను బాధితులను ఆదుకుంటామని, పంటల బీమాతో ధీమా కల్పిస్తామని హామీ
- 15 వేల విద్యుత్ స్తంభాలు కూలాయని, సరఫరా పునరుద్ధరణకు చర్యలు
- తుపాను నష్టం ప్రాథమికంగా రూ.4,600 కోట్లుగా అంచనా
- బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ
- అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత నిధుల విడుదల



అమరావతి

'అర్నబ్' తుపాను సృష్టించిన బీభత్సం వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని, బాధితులకు పూర్తి న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. నీట మునిగిన పంటలతో కన్నీరు పెడుతున్న రైతులు, తీవ్ర నష్టాలను ఎదుర్కొన్న కొబ్బరి రైతులు, జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయ, పునరావాస కార్యక్రమాలను - మిగతా3లో



ఉత్తరాఖండ్ హెలికాప్టర్ ప్రమాదం విషాదాంతం.. ఆరుగురి మృతి

- ఉత్తరాఖండ్‌లోని జోషిమఠ్ సమీపంలో కుప్పకూలిన హెలికాప్టర్
- బద్రీనాథ్ నుంచి బయల్దేరిన కాసేపటికే గాల్లో సంబంధాలు కోల్పోయిన విమానం
- మృతుల్లో పైలట్‌తో పాటు కర్ణాటకకు చెందిన ఐదుగురు యాత్రికులు
- ప్రమాదం నేపథ్యంలో ట్రాన్స్ భారత్ ఏవియేషన్ సేవలు తాత్కాలికంగా నిలిపివేత
- వరుస ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేసిన మాజీ సీఎం హరీశ్ రావత్

ఆఖరి శ్వాస వరకు ప్రజా సేవ చేస్తూనే ఉంటా

- చివరి శ్వాస వరకు ప్రజాసేవ.. దేశం కష్టాల్లో ఉంటే సంబరాలా?
- ఎరువులు, గ్యాస్‌పై దుష్ప్రచారం.. రైతులపై ధరల భారం పడనివ్వం
- రైతు సంక్షేమమే లక్ష్యం.. పీఎం-కిసాన్‌కు రూ.4.5 లక్షల కోట్లు
- బనాస్కాంత రైతులపై ప్రశంసలు.. పశుసంవర్ధక రంగానికి ప్రోత్సాహం





49.6 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి

- 2.6 శాతానికి తీవ్ర పేదరికం.. ఉపాధితో తగ్గిన పేదరికం
- సంక్షేమ పథకాలతో ఊరట.. 2028 నాటికి మరింత తగ్గుదల
- గ్రామీణ ప్రాంతాల్లో పురోగతి.. వీడని ఆదాయ అసమానతలు



నవంబర్ 20 వరకు గడువు పొడిగింపు

- 30న తుది ఓటర్ల జాబితా
- ఈసీ తాజా ఉత్తర్వులు జారీ
- వివేక్ యాదవ్ వెల్లడి
- ఆరు రాష్ట్రాల్లో సవరించిన షెడ్యూల్
- అధికారుల అభ్యర్థనతో గడువు పెంపు
- దిల్లీకి డిసెంబర్ 22 వరకు గడువు
- దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ తుది దశ

అమరావతి

ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ గడువును కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) మరోసారి పొడిగించింది. ఆంధ్రప్రదేశ్‌తో పాటు మరో ఐదు రాష్ట్రాల్లో సవరించిన షెడ్యూల్‌ను ప్రకటించింది. నవంబరు 20 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించనున్నారు. నవంబరు 30న తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు. ఈ మేరకు సవరించిన షెడ్యూల్?పై తాజాగా కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో సర్ గడువును కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ తెలిపారు. సర్ - మిగతా3లో

మత్స్యకారుల సమస్యలపై చర్చ

- పడవలకు బీమా కల్పించే యోచన
- నష్టంపై పవన్ కల్యాణ్ సమీక్ష
- ఉప్పాడ రక్షణ గోడ పనులు వేగవంతం
- కాకినాడలో విద్యుత్ అంతరాయం
- ఉప్పాడలో భారీగా తీర కోత
- బీచ్ రోడ్డు ధ్వంసం.. రాకపోకలు బంద్
- 54,435 హెక్టార్లలో పంట నష్టం
- 21 మండలాల్లో అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన



అమరావతి

అర్నబ్ తుపాను నేపథ్యంలో కాకినాడ జిల్లాలో జరిగిన నష్టం, ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. అమరావతి నుంచి వర్చువల్ విధానంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప్పాడ తీర ప్రాంత ప్రజలు, మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. పిఠాపురం నియోజకవర్గం యు.కొత్తపల్లి ఎంపీడీవో కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, ఎస్పీ బిందు మాధవ్ పాల్గొన్నారు. జిల్లాలో తుపాను వల్ల జరిగిన నష్టం, చేపట్టిన సహాయక చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, రైతులు, మత్స్యకారులు పాల్గొన్నారు. "తీరప్రాంత మత్స్యకారుల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు అన్వేషించాలి. వేట పడవలకు బీమా కల్పించే అంశంపై ప్రతిపాదనలు - మిగతా3లో

జనవరి 25 నుంచి జనగణన

- ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు మినహాయింపు
- మార్చి 1 అర్ధరాత్రి కీలక గడువు
- జనవరి 10 నుంచే స్వీయ నమోదు
- రెండు దశల్లో జనాభా లెక్కింపు
- జనగణనకు రూ.11,718 కోట్ల కేటాయింపు
- కరోనా కారణంగా ఐదేళ్లు ఆలస్యం
- చివరిసారిగా 2011లో జనాభా లెక్కింపు



తుపాను బాధితుల కష్టం తెలుసు..

ప్రతి ఒక్కరినీ ఆదుకుంటాం

-మొదటిపేజీ తరువాయి

యుద్ధప్రాతిపదికన చేపట్టి, వీలైనంత త్వరగా సాధారణ పరిస్థితులు నెలకొల్పాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో నష్టాన్ని అంచనా వేసి, బాధితుల కష్టాలను స్వయంగా తెలుసుకునేందుకు చేపట్టిన పర్యటనలో భాగంగా, రెండో రోజైన శుక్రవారం ఆయన పశ్చిమగోదావరి జిల్లాలోని మొగల్తూరు, నరసాపురం మండలాల్లో విస్తృతంగా పర్యటించారు.

పంటల బీమాతోనే రైతుకు ధీమా

నరసాపురం మండలం కొత్త నవరసపురంలో నీట మునిగిన వరి పంట పొలాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. అక్కడి రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పంట నష్టంపై ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం నష్టాన్ని అంచనా వేసి ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి రైతు తప్పనిసరిగా పంటల బీమా చేయించుకోవాలని సూచించారు.

"ప్రకృతి వైపరీత్యాలు మన చేతుల్లో లేవు. కానీ, నష్టం జరిగినప్పుడు బీమా ఉంటే రైతుకు ఆర్థికంగా భరోసా ఉంటుంది. ఇ-పంట విధానం ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు బీమా సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వం అందించే ఇన్‌పుట్ సబ్సిడీకి అదనంగా బీమా పరిహారం రైతుకు అండగా నిలుస్తుంది" అని వివరించారు. పంట కాలువల్లో పూడిక కారణంగా నీటి ప్రవాహం సరిగా లేక పంటలు ముంపునకు గురవుతున్నాయని రైతులు సీఎం దృష్టికి తీసుకురాగా, ఆయన తక్షణమే స్పందించారు. గోదావరి డెల్టా కాలువల ఆధునీకరణకు రూ.3 వేల కోట్లు కేటాయించామని, త్వరలోనే పనులు ప్రారంభించి ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. రైతులు ప్రకృతి సేద్యం వైపు దృష్టి సారిస్తే, పంటలకు మంచి డిమాండ్ వస్తుందని, ఆదాయం కూడా పెరుగుతుందని సూచించారు.

నేలకొరిగిన 15 వేల విద్యుత్ స్తంభాలు

తుపాను ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా 15 వేలకు పైగా విద్యుత్ స్తంభాలు నేలకూలాయని, ఇది విద్యుత్ సరఫరాకు పెను సవాలుగా మారిందని సీఎం తెలిపారు. "రేపు సాయంత్రానికల్లా రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాను పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తాం. తొలుత గృహ అవసరాలకు, ఆ తర్వాత వ్యవసాయానికి విద్యుత్ అందిస్తాం" అని ప్రకటించారు. అవసరమైతే తెలంగాణ నుంచి కూడా అదనపు సిబ్బందిని రప్పించి పనులు వేగవంతం చేస్తున్నట్లు వెల్లడించారు. పునరుద్ధరణ పనులను స్వయంగా పరిశీలించిన ఆయన, కార్మికులతో కలిసి విద్యుత్ స్తంభాన్ని నిలబెట్టేందుకు సహకరించి వారిలో స్ఫూర్తి నింపారు. విపత్కర పరిస్థితుల్లోనూ ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న విద్యుత్ సిబ్బందిని, కార్మికులను ముఖ్యమంత్రి అభినందించారు. ఒక్క పశ్చిమగోదావరి జిల్లాలోనే 12,500 చెట్లు కూలిపోయాయని, వాటిని తొలగించి రవాణా వ్యవస్థను పునరుద్ధరిస్తున్నామని చెప్పారు. ప్రైవేట్ టెలికాం టవర్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో కమ్యూనికేషన్ వ్యవస్థకు అంతరాయం ఏర్పడిందని, వాటిని కూడా త్వరగా పునరుద్ధరిస్తామని తెలిపారు.



షెల్టర్లలో బాధితులకు భరోసా.. మత్స్యకారులకు హామీ

అనంతరం మొగల్తూరు మండలం మాట్రేవు గ్రామంలోని తుపాను పునరావాస కేంద్రాన్ని (షెల్టర్) ముఖ్యమంత్రి సందర్శించారు. గత నాలుగు రోజులుగా అక్కడే ఆశ్రయం పొందుతున్న మహిళలు, వృద్ధులు, చిన్నారులతో మాట్లాడారు. తుపాను తీరం దాటే సమయంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గడిపామని, తీవ్ర భయాందోళనకు గురయ్యామని బాధితులు సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన చంద్రబాబు, "ప్రభుత్వం ముందుగానే హెచ్చరికలు జారీ చేసి, ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం వల్లే ప్రాణనష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగాం. మీ ప్రాణాలకు మాది భరోసా" అని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వశిష్ట గోదావరి ముఖద్వారం వద్ద పూడిక సమస్య తీవ్రంగా ఉందని, దీనివల్ల వేటకు వెళ్లడం కష్టంగా మారిందని మత్స్యకారులు సీఎం దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించిన ఆయన, సముద్ర ముఖద్వారం వద్ద పూడికను తొలగించి, మత్స్యకారులు సులభంగా వేట సాగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మత్స్యకారులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.

రూ.4,600 కోట్ల నష్టం.. కేంద్ర బృందం పర్యటన

షెల్టర్ సందర్శన అనంతరం ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. 'అర్నబ్' తుపాను ప్రభావాన్ని ప్రత్యక్షంగా పరిశీలించానని, ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించేందుకు ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యలు సత్ఫలితాలనిచ్చాయని అన్నారు. "రాత్రంతా సమీక్షలు నిర్వహిస్తూ, ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేశాం. గతంతో పోలిస్తే ప్రాణ నష్టాన్ని భారీగా తగ్గించగలిగాం. అయినప్పటికీ, దురదృష్టవశాత్తూ ఏడుగురు మరణించడం బాధాకరం" అని విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించామని తెలిపారు. తుపాను వల్ల ప్రాథమిక అంచనాల ప్రకారం రాష్ట్రానికి రూ.4,600 కోట్ల నష్టం వాటిల్లిందని, ఈ మేరకు కేంద్రానికి నివేదిక పంపామని చెప్పారు. పూర్తిస్థాయి నష్టాన్ని అంచనా వేసి మరో నివేదిక అందిస్తామని, నష్ట తీవ్రతను పరిశీలించేందుకు కేంద్ర బృందం కూడా రాష్ట్రంలో పర్యటిస్తోందని వెల్లడించారు.

బాధితులకు నిత్యావసరాలు, రైతులకు నిధులు

తుపాను కష్టకాలంలోనూ రైతులకు అండగా నిలుస్తూ, పీఎం కిసాన్--అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత నిధులను శుక్రవారం రైతుల ఖాతాల్లో జమ చేశామని సీఎం ప్రకటించారు. తుపాను బాధిత కుటుంబాలకు బియ్యంతో పాటు కందిపప్పు, పంటనూనె, బంగాళదుంపలు వంటి నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సహాయక శిబిరాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ రేషన్ అందేలా చర్యలు తీసుకున్నామని, తుపాను వల్ల నష్టపోయిన చిట్టచివరి వ్యక్తికి కూడా న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం బాధితులకు ఆయన స్వయంగా రేషన్ సరుకులు పంపిణీ చేశారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట మంత్రి నిమ్మల రామానాయుడు, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.

నవంబర్ 20 వరకు గడువు పొడిగింపు

-మొదటిపేజీ తరువాయి

ప్రక్రియకు జూలై ఒకటి అర్హత తేదీగా పరిగణిస్తూ, డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా జూలై 31న ప్రకటించామన్నారు. అక్టోబర్ 22 వరకు క్లెయిమ్?లు, అభ్యంతరాలను స్వీకరించి 30న తుది ఓటర్ల జాబితా ప్రచురించాలని తొలుత నిర్ణయించామన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం తాజా ఉత్తర్వులతో నవంబర్ 20 వరకు క్లెయిమ్‌లను, అభ్యంతరాలు తీసుకోనున్నట్టు వివరించారు. నవంబర్ 30న సర్ పూర్తయ్యాక ఓటర్ల జాబితాలను వెల్లడిస్తామని వివేక్ యాదవ్ తెలిపారు.

6 రాష్ట్రాల్లో సవరణ

దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల్లో పారదర్శకత పెంచడం, అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించడం, అనర్హులు, డూప్లికేట్ ఓట్లను గుర్తించడం లక్ష్యంగా ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ చేపట్టింది. ఇప్పటికే బిహార్, బంగాల్, తమిళనాడు, కేరళ, ఉత్తర్?ప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ ముగిసింది ప్రస్తుతం మూడో దశలో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, దిల్లీ, హరియాణా, మహారాష్ట్ర, నాగాలాండ్‌లలో ఈ ఏడాది మే 14న సర్ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ దశ పూర్తయితే జమ్ముకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, లద్దాఖ్ మినహా దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ పూర్తైనట్లు అవుతుంది.

ఆయా రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారుల అభ్యర్థనల మేరకు గడువు పొడిగించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, హరియాణా, మహారాష్ట్ర, నాగాలాండ్‌లలో నవంబరు 30న తుది జాబితా ప్రచురించనున్నారు. ఈ మేరకు సవరించిన షెడ్యూల్?పై కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే దిల్లీలో మాత్రం డిసెంబరు 12 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణకు అవకాశం కల్పించారు. ఓటర్ల తుది జాబితాను డిసెంబరు 22న విడుదల చేయనున్నారు. ఈ దశ పూర్తయితే జమ్ముకశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, లద్దాఖ్ మినహా దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తవుతుంది.

మత్స్యకారుల సమస్యలపై చర్చ

-మొదటిపేజీ తరువాయి

సిద్ధం చేయాలి. దీపావళి తర్వాత మత్స్యకార గ్రామాల్లో క్షేత్రస్థాయి పర్యటన ఉంటుంది. ఉప్పాడ తీరప్రాంత రక్షణ గోడ పనులు వేగవంతం చేయాలి. మత్స్యకారుల సమస్యలపై స్వయంగా అధ్యయనం చేస్తా." కాకినాడను అతలాకుతలం చేసిన అర్నబ్ : అర్నబ్ తుపాను కాకినాడ నగరాన్ని అతలాకుతలం చేసింది. తుపాను ప్రభావంతో వీచిన భారీ ఈదురుగాలులకు పలుచోట్ల చెట్లు నేలకొరిగి విద్యుత్ తీగలపై పడటంతో సరఫరాకు అంతరాయం ఏర్పడింది. తుపాను ప్రభావం తగ్గి మూడు రోజులు గడుస్తున్నా నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఇంకా పూర్తిస్థాయిలో పునరుద్ధరణ కాలేదు. మూడు రోజులుగా కరెంటు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని నగరవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం ఉప్పాడలో అలల తాకిడికి తీరం కోతకు గురైంది. ఇటీవల ఎత్తుగా నిర్మించిన రాళ్లగట్టును సైతం అలలు దాటుకుని విరుచుకుపడ్డాయి. ఉప్పాడ సమీపంలోని కొత్తపట్నం, కొత్తపేట, వల్లిలపేట, సుబ్బంపేట, రంగంపేటతో పాటు ఉప్పాడ నుంచి కాకినాడ వెళ్లే బీచ్ రోడ్డు చాలా ప్రదేశాల్లో పూర్తిగా దెబ్బతింది. రాకపోకలు స్తంభించిపోయాయి.

54,435 హెక్టార్లలో పంటలు నష్టం

మరోవైపు అర్నబ్ తుపాన్ రైతన్నల ఆశలను గల్లంతు చేసింది. కాకినాడ జిల్లాలో కురిసిన వర్షం, బలమైన ఈదురుగాలుల కారణంగా జిల్లాలో 54,435 హెక్టార్లలో వ్యవసాయ, ఉద్యానపంటలు దెబ్బతిన్నాయి. వ్యవసాయ పంటలకు సంబంధించి 4,183 హెక్టార్లలో వరి, 720 హెక్టార్లలో మినుము, అయిదు హెక్టార్లలో పత్తి, రెండు హెక్టార్లలో పెసర పంటకు నష్టం జరిగినట్లు వ్యవసాయ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. 21 మండలాల పరిధిలోని వ్యవసాయ పంట నష్టాల అంచనాపై గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. కొన్నిచోట్ల పంట పూర్తిగా నీటమునగగా, మరికొన్ని ఈదురుగాలుల వల్ల పడిపోయినట్లు జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు.

1న పుర పోలింగ్‌కు కట్టుదిట్టమైన భద్రతా

-మొదటిపేజీ తరువాయి



ఉల్లంఘించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎన్నికల సంఘం హెచ్చరించింది. ఓటర్లు ఎలాంటి భయం, ఒత్తిడి, ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చింది. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు నిబంధనలను పాటిస్తూ అధికారులకు సహకరించాలని కోరింది.

12,244 కేంద్రాల్లో 1న పోలింగ్

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు, తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు కలెక్టర్లు, ఎస్పీలు, నగర పోలీసు కమిషనర్లు, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. 12,244 కేంద్రాల్లో 1న ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభవుతుంది. 1.03 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. పోలింగ్‌కు అవసరమైన సామగ్రిని కార్పొరేషన్లు, మున్సిపల్ కార్యాలయాలకు అధికారులు పంపించారు. వీటిని ఈనెల 31న పోలింగ్ కేంద్రాలకు ప్రత్యేక వాహనాల్లో తరలించనున్నారు. ఇదిలా ఉండగా ఎన్నికల నేపథ్యంలో నామినేషన్? వేసిన అభ్యర్థులు ప్రచారాలు ముమ్మరంగా చేస్తున్నారు. చాలా చోట్ల కూటమి అభ్యర్థులు ఏకగ్రీవమయ్యారు. ఈ ప్రక్రియలో వైఎస్సార్సీపీ చతికిలబడిందని రాజకీయ నిపుణులు వెల్లడిస్తున్నారు.

మధ్య తరగతి ప్రజలకు భారీ ఊరట

రాజమండ్రి : వాతావరణ మార్పులు, ఎల్ నినో ప్రభావం వల్ల నిత్యావసర సరుకుల ధరలు నింగినంటుతుండటంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతర్జాతీయంగా, దేశీయంగా పెరిగిన ద్రవ్యోల్బణ భారాన్ని సామాన్యులపై పడకుండా నిరోధించేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యూహాత్మక నిర్ణయం తీసుకున్నారు. రాబోయే దీపావళి పండుగ నుంచే రాష్ట్రంలోని పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ద్వారా రేషన్ షాపుల్లో నిత్యావసర వస్తువులను మార్కెట్ ధరల కంటే సగానికి పైగా తక్కువ రేటుకే అందుబాటులోకి తేవాలని పౌరసరఫరాల శాఖను ఆదేశించారు.ప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక సబ్సిడీ ప్రణాళిక ప్రకారం.. మార్కెట్‌లో కిలో రూ.160 నుంచి రూ. 180 వరకు పలుకుతున్న కందిపప్పును కేవలం రూ. 100 కే అందించనున్నారు. అలాగే లీటరు పామాయిల్‌ను రూ. 125 కే, గోధుమపిండిని కిలో రూ. 25 కే పంపిణీ చేయనున్నారు. వీటితో పాటు క్వాలిటీ బియ్యాన్ని తక్కువ ధరలకే అందించేందుకు ప్రత్యేక మొబైల్ వాహనాలు, రైతు బజార్లను విస్తృతంగా వినియోగించుకోవాలని నిర్ణయించారు. బహిరంగ మార్కెట్‌లో రేట్ల కృత్రిమ కొరతను అరికట్టేందుకు, ఉల్లిపాయల నిల్వలను కూడా నిరంతరం పర్యవేక్షించాల్సిందిగా అధికారులను సీఎం ఆదేశించారు.ప్రజా పంపిణీ వ్యవస్థ , రైతు బజార్ల ద్వారా తక్కువ ధరకు ఈ సరుకులను పంపిణీ చేయడం వల్ల రాష్ట్ర ఖజానాపై నెలకు దాదాపు రూ. 100 కోట్ల మేర అదనపు ఆర్థిక భారం పడుతుందని పౌరసరఫరాల శాఖ అధికారులు అంచనా వేశారు. అయితే, ఎంతటి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఎల్ నినో వల్ల పెరిగిన ధరల నుంచి సామాన్యులకు ఊరట కల్పించడమే తమ కూటమి ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పేదల కడుపు నింపే విషయంలో సంక్షేమానికి వెనుకాడేది లేదని తేల్చిచెప్పారు.దీపావళి కానుకగా అందుబాటులోకి రానున్న ఈ పథకం ద్వారా రాష్ట్రంలో కోట్లాది మంది కార్డుదారులు , సామాన్య ప్రజలు నేరుగా లబ్ధి పొందనున్నారు. ఒకవైపు పండుగ సీజన్,మరోవైపు ఎల్ నినో ప్రభావంతో కూరగాయలు, దినుసుల ధరలు మండిపోతున్న తరుణంలో చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయం మధ్యతరగతి గృహిణులకు ఎనలేని ఊరటనిస్తోంది. ప్రభుత్వం సకాలంలో స్పందించి చౌక ధరల సరుకులను రేషన్ డిపోల వేదికగా అందుబాటులోకి తేవడంపై పబ్లిక్ సర్కిల్స్‌లో హర్షం వ్యక్తమవుతోంది.

ఏలూరు మేయర్ పీఠం కోసం హోరాహోరీ

ఏలూరు : ఆంధ్రప్రదేశ్ పట్టణ స్థానిక సంస్థల్లో అమలులోకి వచ్చిన ప్రత్యక్ష ఎన్నికల విధానంతో ఏలూరు నగర పాలక సంస్థ మేయర్ పీఠం కోసం హోరాహోరీ సమరం నడుస్తోంది. కూటమి పొత్తు ఒప్పందంలో భాగంగా జనసేన పార్టీకి కేటాయించిన ఈ మేయర్ స్థానానికి ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు కూటమి ఉమ్మడి అభ్యర్థిగా బరిలో నిలవగా.. ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున గంటా మోహన్ రావు ప్రత్యర్థిగా తలపడుతున్నారు.కూటమి అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడికి స్థానిక రాజకీయాల్లో దశాబ్దాల క్షేత్రస్థాయి అనుభవం అతిపెద్ద బలం. గతంలో సుదీర్ఘకాలం టీడీపీలో ఉండి, సర్పంచ్‌గా, ఎంపీటీసీగా, ఏలూరు మండల పరిషత్ అధ్యక్షుడిగా పనిచేసిన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం ఆయనకుంది. 2019 నుంచి ఏలూరు జనసేన ఇన్‌చార్జ్‌గా పనిచేస్తూ పార్టీ కేడర్‌ను నిర్మించడంతో పాటు, ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్‌గా కార్మిక, ప్రజా సంఘాలతో ఆయనకు బలమైన అనుబంధం ఉంది. దీనికితోడు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చరిష్మా, టీడీపీ-జనసేన సంప్రదాయ కాపు, బీసీ, బలిజ ఓటు బ్యాంకు ఒక్కతాటిపైకి రావడం ఆయనకు కొండంత అడ్వాంటేజ్. అయితే, ఏలూరు మేయర్ సీటు తమకే కావాలంటూ ప్రారంభంలో స్థానిక టీడీపీ కేడర్, ఆశావహులు వ్యక్తం చేసిన తీవ్ర అసంతృప్తి, ఎమ్మెల్యే బడేటి చంటి వర్గంతో సమన్వయం సాధించడంలో తొలుత ఎదురైన అంతర్గత అసంతృప్తి అప్పలనాయుడికి కొంత ప్రతిబంధకంగా మారాయి.మరోవైపు వైసీపీ అభ్యర్థి గంటా మోహన్ రావు కూడా నగరంలో బలమైన ఆర్థిక, సామాజిక వనరులున్న నాయకుడిగా బరిలోకి దిగారు. నగరంలోని బీసీ వర్గాలతో పాటు, సంప్రదాయంగా వైసీపీ వెన్నంటి నిలిచే మైనార్టీ, ఎస్సీ , కొన్ని కార్మిక వాడల ఓటు బ్యాంకుపై ఆయన ప్రధానంగా ఆశలు పెట్టుకున్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో అమలైన సంక్షేమ పథకాల లబ్ధిదారులను కలుస్తూ, ప్రభుత్వంపై వ్యతిరేకతను ప్రచారం చేస్తూ కేడర్‌ను మోహరించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే, గత మున్సిపల్ పాలకవర్గంపై ఏలూరు ప్రజల్లో ఉన్న తీవ్ర వ్యతిరేకత, గతంలో నగరంలో తాగునీటి కాలుష్యంతో పదుల సంఖ్యలో ప్రజలు అస్వస్థతకు గురైన చేదు జ్ఞాపకాలు ఇప్పటికీ నగరవాసుల మదిలో ఉండటం వైసీపీకి అతిపెద్ద మైనస్. అదీగాక, ఓటమి భయంతో నగరానికి చెందిన మాజీ మంత్రులు, కీలక వైసీపీ నేతలు ప్రచారానికి మొహం చాటేయడం, ఆయనకు పూర్తిస్థాయి అంగబలం కరువవ్వడం ప్రధాన బలహీనతగా మారింది.ఈ ఎన్నికల్లో డివిజన్ల స్థాయిలో కార్పొరేటర్ అభ్యర్థుల బలం మేయర్ పోరును ప్రత్యక్షంగా శాసిస్తోంది. నగరంలోని 62 డివిజన్లలో దాదాపు అన్ని చోట్లా కూటమి శ్రేణులు ముందస్తుగా సమన్వయ కమిటీలు వేసుకుని, బూత్ లెవల్ ప్రచారంలో స్పష్టమైన పైచేయి సాధించాయి. గతంలో తమ మధ్య ఉన్న అసంతృప్తులను పక్కనబెట్టి.. టీడీపీ ఎమ్మెల్యే బడేటి చంటి, ఎంపీ పుట్టా మహేష్ యాదవ్, జనసేన నేతలు ఏకతాటిపైకి వచ్చి అప్పలనాయుడి తరఫున ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. మరోవైపు, వైసీపీకి చాలా డివిజన్లలో సమర్థులైన కార్పొరేటర్ అభ్యర్థులే దొరక్కపోవడం, బరిలో ఉన్నవారు సైతం సొంత ఖర్చులతో రిస్క్ తీసుకోలేక చతికిలపడటం మేయర్ అభ్యర్థి గంటా మోహన్ రావుకు క్షేత్రస్థాయిలో గొడ్డలిపెట్టుగా మారింది. సామాజిక సమీకరణాలను నిశితంగా పరిశీలిస్తే.. ఏలూరు నగరంలో దాదాపు 60 శాతానికి పైగా ఉన్న బీసీ, కాపు, వైశ్య, ఉద్యోగ వర్గాలు కూటమి ప్రభుత్వ అభివృద్ధి ఎజెండా, పెన్షన్ల పెంపు, 'దీపం-2' వంటి సంక్షేమ పథకాల వైపే స్పష్టంగా మొగ్గుచూపుతున్నాయి. అప్పలనాయుడికున్న క్లీన్ ఇమేజ్, స్థానిక నాయకత్వ పట్టు ఆయనకు సాధారణ తటస్థ ఓటర్లలోనూ ఆదరణ తెచ్చిపెడుతోంది. వైసీపీ కేవలం తమ పాత సంప్రదాయ ఓట్లను మాత్రమే నిలుపుకోగలుగుతుండగా, కొత్తగా ఓటర్లను ఆకర్షించే అంశాలేవీ ఆ పార్టీ వద్ద లేకపోవడం ప్రచారంలో కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.మేయర్ ప్రత్యక్ష పోరులో కూటమి-జనసేన అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడికే దాదాపు 65 నుంచి 70 శాతం మేర స్పష్టమైన విజయావకాశాలు కనిపిస్తున్నాయి. టికెట్ కేటాయింపు సమయంలో తలెత్తిన విభేదాలను అధిగమించి కూటమి శ్రేణులు ఏకతాటిపైకి రావడం ఆయనకు అతిపెద్ద రక్షాకవచంగా మారింది. దీంతో గంటా మోహన్ రావు గట్టి పోటీ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నప్పటికీ.. ఏలూరు నగర పాలక సంస్థ మేయర్ పీఠాన్ని కూటమి కైవసం చేసుకుని, అక్కడ జనసేన జెండా ఎగరడం దాదాపు లాంఛనమేనని అనుకోవచ్చు.



వేంపల్లెలో ఫైడే--డ్రై డే కార్యక్రమం

-పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్య పరిరక్షణ.. దోమల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలి: సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య

వేంపల్లె అక్టోబర్ 30 (కదిలించే వార్త):

వేంపల్లె పట్టణంలోని ఆర్.ఎం.ఎస్. వీధిలో శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఫ్రైడే--డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటా జ్వరాల సర్వే చేపట్టడంతో పాటు దోమల లార్వా నిర్మూలన చర్యలు చేవట్టారు. ఈ సందర్భంగా ప్రజలకు సీజనల్ వ్యాధులు, దోమల నివారణపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ.. దోమల కాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి ప్రమాదకర వ్యాధులు వ్యాపిస్తాయని తెలిపారు. ముఖ్యంగా ఇళ్లలోని నీటి తొట్టెలు, డ్రమ్ములు, వాడని పూలకుండీలు, పాత టైర్లు తదితర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. నీటి పాత్రలకు ఎప్పటికప్పుడు మూతలు ఉంచాలని, వారానికి ఒకసారి వాటిని ఖాళీ చేసి శుభ్రం చేసి ఎండబెట్టిన తర్వాతే తిరిగి నీటిని నింపుకోవాలని కోరారు.ఆరోగ్య విస్తరణ అధికారి ఫక్రుద్దీన్ మాట్లాడుతూ.. దోమల బారిన పడకుండా రాత్రివేళల్లో





తప్పనిసరిగా దోమతెరలు ఉపయోగించాలని, శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరించాలని సూచించారు. జ్వరం, తలనొప్పి, కళ్ల వెనుక నొప్పి, కండరాల నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు.హెల్త్ సూపర్వైజర్ అంకయ్య మాట్లాడుతూ.. వరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి చుట్టూ పిచ్చిమొక్కలు పెరగకుండా చూసుకోవాలని సూచించారు. ప్రజలందరూ బాధ్యతగా వ్యవహరిస్తేనే దోమల రహిత సమాజాన్ని సాధించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఆరోగ్య కార్యకర్త శివలక్ష్మి, ఆశా కార్యకర్తలు నాగేశ్వరి, శోభారాణి, సునీత, రాజకుమారి, నాగలక్ష్మి తదితరులు పాల్గొని ఇంటింటికీ వెళ్లి లార్వా తనిఖీలు నిర్వహించారు.

అన్నదాత సుఖీభవ నిధుల విడుదల హర్షణీయం..

-వ్యవసాయ రుణాలు మాఫీ చేయాలి

-రైతులకు అందుతున్న సాయం ఏమాత్రం సరిపోదు.. అప్పుల ఊబి నుంచి రైతులను కాపాడాలి: డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

వేంపల్లె అక్టోబర్ 30 (కదిలించే వార్త):

అన్నదాత సుఖీభవ--పీఎం కిసాన్ యోజన పథకాల కింద రెండో విడత నిధులను రైతుల ఖాతాల్లోకి విడుదల చేయడం హర్షణీయమని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. అయితే రైతులకు అందిస్తున్న ఈ ఆర్థిక సాయం ఏమాత్రం సరిపోదని, వ్యవసాయ రుణాలను పూర్తిస్థాయిలో మాఫీ చేసి రైతులను ఆదుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.శుక్రవారం వేంపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అన్నదాత సుఖీభవ--పీఎం కిసాన్ పథకాల రెండో విడతగా ఒక్కో రైతు ఖాతాలో రూ.7 వేల చొప్పున 46,85,838 మంది రైతుల ఖాతాల్లోకి మొత్తం రూ.3,125 కోట్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేయడం సంతోషకరమన్నారు.అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఈ సాయం రైతులకు ఏమాత్రం సరిపోదన్నారు. వ్యవసాయం గిట్టుబాటు కాకపోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు తీర్చలేక, ఆత్మాభిమానాన్ని చంపుకోలేక కొందరు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో రైతుల ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో ఉందని ఆయన తెలిపారు. ఈ పరిస్థితుల్లో రైతులను అప్పుల బాధల నుంచి, ఆత్మహత్యల నుంచి కాపాడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. 2008లో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా వ్యవసాయ రుణాలను మాఫీ చేసిందని గుర్తు చేశారు.



తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2 లక్షల వరకు వ్యవసాయ రుణాలను మాఫీ చేశాయని వివరించారు. తమిళనాడులో సహకార సంఘాల ద్వారా తీసుకున్న వ్యవసాయ రుణాలకు సంబంధించి రూ.75 వేల వరకు మాఫీ చేసినట్లు పేర్కొన్నారు. మహారాష్ట్రలోని బీజేపీ ప్రభుత్వం సైతం రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసిందని తెలిపారు.అమరావతి రాజధాని నిర్మాణం కోసం రెండో విడత భూసమీకరణలో భూములు ఇచ్చిన ఏడు గ్రామాల రైతులకు ఒక్కొక్కరికి రూ.1.50 లక్షల వరకు వ్యవసాయ రుణాలను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడాన్ని ప్రస్తావించారు. అయితే ఈ రుణమాఫీని అమరావతి రైతులకే పరిమితం చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులందరికీ వర్తింపజేయాలని చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, పులివెందుల నియోజకవర్గ సమన్వయకర్త ధ్రువకుమార్ రెడ్డి, వేంపల్లి మండల అధ్యక్షుడు రామకృష్ణ, వేముల మండల అధ్యక్షుడు చాగలేటి వెంకటేశు, చక్రాయపేట మండల అధ్యక్షుడు రామాంజనేయరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, వేమయ్య, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బద్రి, రాఘవయ్య, బుల్లెట్ రాజా తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం తుడా చైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 30 అక్టోబర్

నగర సమగ్రాభివృద్ధి మరియు ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఎన్డీఏ కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి , మేయర్ అభ్యర్థి జేబీ శ్రీనివాస్ గారు ఓటర్లకు పిలుపునిచ్చారు. 54వ డివిజన్ పరిధిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని,కూటమి శ్రేణులతో కలిసి ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా డా. డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తిరుపతి నగరాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇందులో భాగంగా ఎన్డీఏ కూటమి బలవరిచిన తెలుగుదేశం పార్టీ మేయర్ అభ్యర్థి మన్నెం శ్రీనివాస్ ప్రసాద్ సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఘనవిజయం చేకూర్చాలని కోరారు. అదేవిధంగా, 54వ డివిజన్ ఎన్డీఏ





కూటమి జనసేన కార్పొరేటర్ అభ్యర్థి బోయళ్ళ శాంతి గారికి గాజు గ్లాసు గుర్తుపై, మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తిరుపతి నగరంలో మౌలిక సదుపాయాల కల్పన, మెరుగైన పారిశుద్ధ్యం, త్రాగునీరు మరియు అంతర్గత రహదారుల అభివృద్ధికి కూటమి అభ్యర్థుల గెలుపు ఎంతో కీలకమని తుడా చైర్మన్ డా డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు. డివిజన్ పరిధిలోని ప్రతి గడపకూ కూటమి మేనిఫెస్టోను, అభివృద్ధి ఆశయాలను చేరవేసేలా ప్రత్యేక ప్రచార వాహనాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ముఖ్య నాయకులు, 54వ డివిజన్ కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని అభ్యర్థులకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

తిరుపతిలో ఘనంగా 'రామరాజ్ కాటన్' సూతిన షోరూం ప్రారంభం






-రిబ్బన్ కట్ చేసి, తొలి కొనుగోలు బోణీ చేసి అమ్మకాలను ప్రారంభించిన తుడా చైర్మన్ డా. సి. డాలర్స్ దివాకర్ రెడ్డి

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 30 అక్టోబర్

జ్యోతి ప్రజ్వలన చేసి శుభాకాంక్షలు తెలిపిన టీటీడీ బోర్డు సభ్యులు జి. భాను ప్రకాష్ రెడ్డి మరియు ప్రముఖ విద్యావేత్తలు ఆధ్యాత్మిక నగరంలో సంప్రదాయ వస్త్రాలకు ఇది సరికొత్త చిరునామా: తుడా చైర్మన్ భారతీయ సంస్కృతి, సంప్రదాయ దుస్తులకు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ వస్త్ర సంస్థ 'రామరాజ్ కాటన్' తమ నూతన షోరూంను తిరుపతి నగరంలో శుక్రవారం అత్యంత వైభవంగా ప్రారంభించింది. తిరుపతి మున్సిపల్ ఆఫీసు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈ వస్త్ర ప్రపంచానికి తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఇతర విశిష్ట అతిథులతో కలిసి ఆయన రిబ్బన్ కట్ చేసి షోరూంను లాంఛనంగా ప్రారంభించారు. తుడా చైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి గారితో పాటు గౌరవ అతిథులు తితిదే బోర్డు సభ్యులు శ్రీ జి. భాను ప్రకాష్ రెడ్డి రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి మరియు స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ జి. జగదీష్ సంయుక్తంగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రారంభోత్సవం అనంతరం షోరూంలోని వివిధ వస్త్ర శ్రేణులను అతిథులు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి స్వయంగా నూతన వస్త్రాలను కొనుగోలు చేసి, మొదటి 'బోణీ'తో షోరూం అమ్మకాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. "భారతీయ సంస్కృతి, కట్టు-బొట్టుకు అద్దం పట్టేలా అత్యంత నాణ్యమైన కాటన్ వస్త్రాలను అందిస్తున్న రామరాజ్ కాటన్ సంస్థ తిరుపతిలో తమ నూతన షోరూంను ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరం అని అన్నారు. నిత్యం వేలాది మంది భక్తులు తరలివచ్చే ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతిలో సంప్రదాయ పంచెలు, ధోతీలు, కాటన్ షర్టులు, కుర్తాలు మరియు చిన్నారుల దుస్తులు ఒకే వేదికపై అందుబాటులోకి రావడం నగర ప్రజలకు, శ్రీవారి భక్తులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామరాజ్ కాటన్ ప్రతినిధులు, షోరూం నిర్వాహకులు, సిబ్బంది, స్థానిక ప్రముఖులు, వ్యాపారవేత్తలు మరియు పుర ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కమల్ అమృత్ వాణి-301



పశోరపి హి జీవస్య వేదనాం యో?వగచ్ఛతి।
అహింసయా సమాచారః స జీవేషు దయాంవహేత్॥
తాత్పర్యం: ప్రతి జీవికి తనదైన జీవన విలువ, అనుభూతి ఉంటాయి.మనిషి మాత్రమే కాదు,మూగజీవులు కూడా బాధను అనుభవిస్తాయి. వాటి ఆకలి, దాహం, భయం, గాయాలను గుర్తించడం మన బాధ్యత.మాట్లాడలేని జీవుల పట్ల మన ప్రవర్తన మన సంస్కారాన్ని తెలియజేస్తుంది.వాటిని హింసించకుండా,అవసరమైనప్పుడు ఆహారం, నీరు అందించాలి.వీధి జంతువులను భయపెట్టడం, రాళ్లతో కొట్టడం వంటి పనులకు దూరంగా ఉండాలి.పక్షుల కోసం నీటి పాత్రలు ఉంచడం కూడా ఒక చిన్న సేవే.జీవుల పట్ల కరుణ చూపే సమాజంలో మానవత్వం మరింత వికసిస్తుంది.ప్రాణుల పట్ల ప్రేమ అనేది మాటల్లో కాదు, మన చేతల్లో కనిపించాలి.

✍ కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

వేంపల్లెలో జడ్పీటీసీ ఎన్నికల ప్రచారం హోరాహోరీ

-అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా వైసీపీ, కూటమి నేతల ముమ్మర ప్రచారం.. ఓటర్ల మద్దతు కోసం ఇరు పార్టీల నేతల ప్రయత్నాలు



వేంపల్లె అక్టోబర్ 30 (కదిలించే వార్త):

కడప జిల్లా వేంపల్లి మండలంలో జడ్పీటీసీ ఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగుతోంది. తమ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, కూటమి నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. పట్టణంలోని ప్రధాన వీధులు, బజార్లలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుస్తూ మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి వెంకట శివమ్మ గెలుపును కాంక్షిస్తూ ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.వి. సతీష్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి పట్టణంలోని మెయిన్ బజార్ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి ఓటర్లను కలిశారు. పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరారు.మరోవైపు జనసేన జడ్పీటీసీ అభ్యర్థి బెస్త లక్ష్మీదేవి విజయమే లక్ష్యంగా కూటమి నాయకులు ప్రచారాన్ని వేగవంతం చేశారు. పులివెందుల నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి డాక్టర్ హరీష్ ప్రచారంలో పాల్గొని ఓటర్లను కలిశారు. కూటమి మండల పరిశీలకుడు అజ్జగుట్ట రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు కలిసి పులివెందుల రోడ్డు, గాంధీ బజార్ తదితర ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు.ఇలా ఇరు పక్షాల నాయకులు తమ అభ్యర్థుల గెలుపు కోసం వ్యూహాత్మకంగా ప్రచారం సాగిస్తూ ఓటర్ల మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. దీంతో వేంపల్లి పట్టణంలో జడ్పీటీసీ ఎన్నికల ప్రచారం రాజకీయ వేడిని పెంచుతోంది.

జడ్పీటీసీ అభ్యర్థి యమ్మనూరు సరళ దేవి విజయమే లక్ష్యంగా ప్రచారం

లింగాల కదిలించే వార్త అక్టోబర్ 30



లింగాల మండలం జెడ్పిటిసి కూటమి అభ్యర్థి యమ్మనూరు సరళా దేవి నీ గెలిపించాలని లింగాల గ్రామంలో కూటమి నాయకుల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం లింగాల మండల టీడీపీ అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి సతీమణి, లింగాల మండల జడ్పీటీసీ కూటమి అభ్యర్థి యమ్మనూరు సరళ దేవి విజయమే లక్ష్యంగా లింగాల గ్రామంలో కూటమి నాయకులు ఎన్నికల విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మారెడ్డి లత రెడ్డి, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, లింగాల మండల టీడీపీ ఇంచార్జ్ దేవిరెడ్డి సంజీవ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ, గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలుసుకుంటూ, కూటమి అభ్యర్థి యమ్మనూరు సరళ దేవి కి మద్దతు తెలిపి ఘనవిజయం అందించాలని కోరారు. పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సహకారంతో కూటమి ప్రభుత్వం చేవడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా.. కూటమి అభ్యర్థి యమ్మనూరు సరళ దేవిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు..

పులివెందుల పురోగతికి ఆలోచించని వారు, పూలంగళ్ళ సర్కిల్లో ప్రచారమా?

-మెడికల్ కళాశాలకు వచ్చిన 50 సీట్లు వద్దన్న వ్యక్తులకు అవకాశం ఇవ్వాలా

-అక్రమ, అరాచకపు చర్యలతో పులివెందులలో నెగ్గే ప్రయత్నం చేస్తున్న తెదేపా

-కడప ఎంపీ అవినాష్ రెడ్డి ఆరోపణలు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 30



పులివెందుల ప్రజల చిరకాల వాంఛ అయిన మెడికల్ కళాశాలకు వచ్చిన 50 సీట్లు వద్దన్న వ్యక్తులు ఒక అవకాశం అంటూ మీ ముందుకు వస్తున్నారని, పులివెందుల పురోగతి ఆలోచించని వారు, పూలంగళ్ళ సర్కిల్లో ప్రగల్భాలు పలుకుతూ అక్రమ మరియు అరాచకం చర్యలతో విజయం దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నారని తెదేపా నేతల చర్యలపై జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం పులివెందులలోని జగన్ క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలో ఎన్నికల వేళ ఉద్రిక్త పరిస్థితులు సృష్టించేందుకు బయటి ప్రాంతాల నుంచి జనాలను భారీగా తరలిస్తున్నారని, శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులే స్వయంగా ఇతర ప్రాంతాల నుంచి వస్తున్న వ్యక్తులకు లాడ్జీలు బుక్ చేసి సహకరిస్తున్నారని, క్షేత్రస్థాయిలో అక్రమాలకు పాల్పడేందుకు అధికార యంత్రాంగం అండగా నిలుస్తోందని, ?జమ్మలమడుగు నుంచి ఆదినారాయణరెడ్డి, ప్రొద్దుటూరు నుంచి కొండారెడ్డి, కమలాపురం నుంచి పుత్తా నరసింహారెడ్డి తమ అనుచరులను పులివెందులకు తరలించేందుకు వ్యూహాత్మకంగా ప్లాన్ చేస్తున్నారని ఎంపీ స్పష్టం చేశారు. గతంలో జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో అవలంబించిన అప్రజాస్వామిక విధానాలనే ఇప్పుడూ ప్రయోగించేందుకు ప్రత్యర్థులు సిద్ధమవుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. స్థానిక ప్రజలను, పోలింగ్ ఏజెంట్లను భయభ్రాంతులకు గురిచేసి కేంద్రాలకు వెళ్లకుండా అడ్డుకోవడమే వీరి ప్రధాన ఉద్దేశమని అవినాష్ రెడ్డి తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా జరుగుతున్న ఈ కుట్రలపై ఎన్నికల కమిషన్, ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించి నిష్పక్షపాతంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

రామట్లపల్లెలో సరళ దేవికి మద్దతుగా జోరుగా ప్రచారం





లింగాల, కదిలించే వార్త అక్టోబర్ 30

లింగాల మండలంలో కూటమి బలపర్చిన జడ్పీటీసీ అభ్యర్థి విజయం కోసం కూటమి నాయకులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. లింగాల మండల టీడీపీ అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి సతీమణి, కూటమి జడ్పీటీసీ అభ్యర్థి యమ్మనూరు సరళ దేవి గెలుపును కాంక్షిస్తూ శుక్రవారం చిన్నకుడాల, రామట్లపల్లె గ్రామాలలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ఈ ప్రచార కార్యక్రమంలో లింగాల మండల టీడీపీ ఇంచార్జ్ దేవిరెడ్డి సంజీవ, లింగాల సింగిల్ విండో చైర్మన్ నవీన్ కుమార్ రెడ్డి, చిన్నకూడల "ఎంపీటీసీ లోమాడ స్నేహ' మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. నాయకులు గ్రామంలోని ప్రతీ ఇంటికీ తిరిగి ప్రజలను నేరుగా కలిశారు. కూటమి అభ్యర్థి యమ్మనూరు సరళ దేవికి ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సహకారంతో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, అమలు చేస్తున్న సంక్షేమ వథకాలను ప్రజలకు వివరించారు. ప్రజల మద్దతుతో కూటమి విజయం లాంఛనమేనని, సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని వారు పిలుపునిచ్చారు.

చౌడమ్మ తల్లి కాపాడమ్మా


పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 30



పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు చౌడమ్మ వీధిలో కొలువైన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.శుక్రవారము పురస్కరించుకుని ఉదయస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి సుప్రభాత సేవ విశేష పంచామృతాభిషేకం,కుంకుమార్చన ,మహా మంగళహారతి తదితర పూజా కైంకర్యాలు అనంతరం విశేష అలంకారంలో చౌడేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు, అమ్మవారిని దర్శించిన వారికి సకల నరఘోష తొలగి జన,ధన ఆకర్షణ శక్తి పెరుగుతుంది అని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయున ఉదయం 10.30 నిమిషములకు రాహుకాల పూజలు నిర్వహించారు. ఈ సందర్భముగా ఆలయ నిర్వాహకులు రాజేంద్రప్రసాద్ ,అర్చకులు ప్రవీణ్ స్వామి మాట్లాడుతూ కష్టాలలో ఉన్నపుడు శుక్రవారము లేదా పౌర్ణమి అమావాస్య రోజున 108 ప్రదక్షిణములు చేసి అమ్మని వేడుకుంటే కష్టాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకము,.ఆలయ ప్రాంగణం మొత్తము అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

10వ వార్డు అభివృద్ధే లక్ష్యం- ప్రజా సంక్షేమమే ధ్యేయం!

-టీడీపీ--బీజేపీ కూటమి అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటి ప్రచారం!





పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 30

పులివెందుల మున్సిపాలిటీలోని 10వ వార్డు బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి విజయలక్ష్మి ని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది., ఈ ప్రచారంలో టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి , బీజేపీ నాయకులు లక్ష్మయ్య , కంబల్లి గంగాధర్ రెడ్డి , ఫిజియోథెరపీ డాక్టర్ సాయి కిషోర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి విజయలక్ష్మి కి, మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి గీతా కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరుతూ, 10వ వార్డు అభివృద్ధే లక్ష్యం ప్రజా సంక్షేమమే ధ్యేయం అని తెలియజేస్తూ వార్డు ప్రజలు అభ్యర్థిస్తూ ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మన ఓటు-మన అభివృద్ధి! కూటమితోనే సాధ్యం

-టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థి విజయలక్ష్మికి మద్దతుగా విస్తృత ఇంటింటి ప్రచారం!

వేముల కదిలించే వార్త అక్టోబర్ 30



వేముల మండలం వి. కొత్తపల్లి, దుగ్గన్నగారివల్లి గ్రామాల్లో శుక్రవారం వేముల మండల జడ్పీటీసీ కూటమి అభ్యర్థి బొగ్గుల విజయలక్ష్మి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది., ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి, పేర్ల శేషారెడ్డి , మండల నాయకులు, గ్రామ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. కూటమి అభ్యర్థి విజయలక్ష్మి కి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని ప్రజలకు హామీ కల్పిస్తూ, మన ఓటు మన అభివృద్ధి! కూటమితోనే సాధ్యమవుతుందని ప్రతి గడపకు తెలియజేస్తూ ప్రచార కార్యక్రమాలు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో వేముల మండల టిడిపి నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఓటు అంటే కాగితం కాదు... మన తలరాతను రాసే బ్రహ్మాస్త్రం!

బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త అక్టోబర్ 30

ఉదయం ఆరు గంటలవుతుందో లేదో... బ్రహ్మంగారిమఠం మండల కేంద్రం రంగురంగుల కండువాలతో, మైకుల ప్రచార హోరుతో దద్దరిల్లిపోతోంది. జడ్పిటిసి స్థానానికి తెలుగుదేశం, వైయస్సార్ కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం వామపక్ష నాయకులు, స్వతంత్ర అభ్యర్థులు... పీఠాన్ని దక్కించుకోవడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నారు ఇంటింటా తిరుగుతూ, చేతులు జోడిస్తూ, కాళ్ల మీద వడుతూ... "అయ్యా! మీ బిడ్డలాంటి వాడిని... ఒకే ఒక్కసారి దయతలచండి, ఈ మండలాన్ని స్వర్గధామం చేస్తా!" అంటూ అభ్యర్థులు ఓటర్ల ముందు సాగిలవడుతున్నారు. ఇది కేవలం బ్రహ్మంగారిమఠంలో కనిపిస్తున్న దృశ్యం మాత్రమే కాదు... ఎన్నికల వేళ ప్రజాస్వామ్యంలో కనిపించే కఠినమైన నగ్న సత్యం! కానీ, ఈ ప్రచార హోరు వెనుక ఉన్న నిజమేమిటి? ఆ ఓటు చరిత్ర ఏమిటి? నేడు ఓటరు ఎక్కడ తప్పు చేస్తున్నాడు? అనే దానిపై ఈ ప్రత్యేక కథనం.

-రక్తంతో రాసిన రాజ్యాంగ హక్కు!

ఈరోజు మనకు ఓటు హక్కు ఉందంటే... అది ఎవరో దయ తలిచి ఇచ్చిన భిక్ష కాదు. చరిత్ర పుటలను తిరగేసి చూస్తే... ఒకప్పుడు ఈ ప్రపంచాన్ని రాచరికపు రాజులు పాలించారు. రాజు చెప్పిందే చట్టం, ఆయన అడుగులే శాసనం. సామాన్యుడికి ప్రశ్నించే గొంతు లేదు, గడప దాటే హక్కు లేదు. మనుషులను పశువుల కంటే హీనంగా చూసిన ఆ చీకటి రోజులను ఎదిరిస్తూ... ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రాణత్యాగం చేశారు. మా ప్రభువును మేమే ఎన్నుకుంటాం! మా తలరాతను మా చేతులతో రాసుకుంటాం!" అని ఎంతో మంది నెత్తురు చిందించగా వచ్చిన స్వేచ్ఛే ఈ ఓటు. మన దేశంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మనకు 'సార్వజనిక వయోజన ఓటు హక్కు'ను ప్రసాదించారు. పూరి గుడిసెలో ఉండే నిరుపేద కూలికి ఎంత విలువైన ఓటు ఉందో, కోట్ల రూపాయలున్న కోటీశ్వరుడికి, దేశాన్ని ఏలే ప్రధానికీ అదే సమానమైన విలువ ఉంది. అంతటి పవిత్రమైన హక్కును నేడు మనం ఎంత తేలికగా తీసుకుంటున్నాం?

-ఐదు వేల నోటుకు... ఐదేళ్ల భవిష్యత్తు బలి!

ఎన్నికల సమయం రాగానే... రాజకీయ నాయకులు ప్రజల బలహీనతలను ఆయుధాలుగా మారుస్తున్నారు. కొద్దిపాటి నోట్లు విసిరికొట్టడం, మద్యం సీసాలతో ఆత్మగౌరవాన్ని మత్తులో ముంచడం, కులాలు-మతాల పేరుతో ఉచ్చులు వన్నడం వరిపాటిగా మారింది. ఐదేళ్లకోసారి వస్తున్నాడు, ఎంతో కొంత ఇస్తున్నాడు అని ఆశవడి ఓటును అమ్ముకుంటే... 'అమ్మకానికి పెట్టిన ఇల్లు బజారుపాలు' అయినట్లే మన భవిష్యత్తు కూడా బజారుపాలవుతుంది. ఈ రోజు తీసుకునే కొద్దిపాటి డబ్బు వల్ల రాబోయే ఐదేళ్లపాటు రోడ్లు లేక, ఆసుపత్రుల్లో సరైన వైద్యం అందక, పాఠశాలలు నిర్వీర్యమై మన పిల్లల జీవితాలు అంధకారంలోకి నెట్టబడతాయి.



- నిర్లక్ష్యమే నిజమైన శత్రువు!

నేను ఒక్కడిని ఓటు వేయకపోతే ఒరిగేదేముందిలే" అనుకుంటూ, ఎన్నికల రోజున ఆ సెలవును విశ్రాంతి తీసుకోవడానికో, పనులకో వాడుకోవడం అత్యంత ఘోరమైన అపరాధం. నిజమైన ఓటరు ఓటు వేయడానికి రాకపోతే... ఆ ఖాళీని అవినీతిపరులు, డబ్బుతో ఓట్లు కొనేవారు భర్తీ చేస్తారు. 'తెలివి తక్కువ వాడికి ఖైదు తప్పదు, ఆలోచించని ఓటరుకు కన్నీళ్లు తప్పవు' అన్నట్లుగా మన సోమరితనమే మనకు శత్రువుగా మారుతుంది.

-సింహాసనంపై నాయకుడు... కాళ్ల కింద ఓటరు!

ఎన్నికల సమయంలో చుట్టూ తిరిగి, కాళ్ల మీద పడి వేడుకున్న అదే నాయకుడు... గెలిచాక పెద్ద పెద్ద కుర్చీలలో, ఏసీ గదులలో కూర్చుని కోట్ల రూపాయలకు పడగలెత్తుతాడు. కానీ, అదే నాయకుడిని గెలిపించడానికి కష్టపడిన ఓటరు మాత్రం... ఐదేళ్లు గడిచినా తాగునీటి కోసం, రోడ్ల కోసం, చిన్న ఉపాధి కోసం ఆ నాయకుడి కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతూనే ఉంటాడు. చివరకు 'తోటకూర కాడల నలిగినట్లు' ఆ నాయకుడి కాళ్ల కిందే నలిగిపోతున్నాడు. మళ్లీ ఎన్నికలు వచ్చే వరకు ఆ ఓటరు గుర్తే ఆ నాయకుడికి ఉండడం లేదు.

-ఓ ఓటరూ... కళ్లు తెరువు!

బ్రహ్మంగారిమఠం మండల ప్రజలారా! జడ్పిటిసి స్థానానికి పోటీపడుతున్న టిడిపి, వైసిపి, సిపిఐ, సిపిఎం, స్వతంత్ర అభ్యర్థులు ఎవరైనా కావచ్చు... ప్రచారంలో రకరకాల హామీలు ఇస్తారు. కానీ మీరు గుర్తించుకోవాల్సింది ఒక్కటే: డబ్బులకు లొంగకండి, కులాలకు దాసోహం అనకండి. మీ అంతరాత్మ చెప్పే నిజాయితీకి పదును పెట్టండి. మీ పిల్లల భవిష్యత్తు కోసం, గ్రామం అభివృద్ధి కోసం నిలబడే నిజమైన నాయకుడిని ఎన్నుకోండి. అప్పుడే ఏ నాయకుడూ మీ కాళ్ల వద్దకు ఓట్ల కోసం దేవులాడుతూ రావలసిన అవసరం రాదు... మీ అభివృద్ధి కోసం ఆ నాయకులే మీ ముందుకు పరుగెత్తుకుంటూ వస్తారు! ఓటు అనేది కేవలం వేలుపై పెట్టే సిరా చుక్క కాదు... నీ బిడ్డల భవిష్యత్తును రాసే ఏకైక బ్రహ్మాస్త్రం!

ఐదు పంచాయతీల్లో సీపీఐ జడ్పీటీసీ అభ్యర్థికి మద్దతుగా విస్తృత ప్రచారం

-మండల ప్రజానీకం ప్రభాకర్‌ను ఆదరించి గెలిపించాలి

-- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్

బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త అక్టోబర్ 30

మండలంలోని నాగిశెట్టిపల్లె, దిరసవంచ, డి. నేలటూరు, ముడమాల, మల్లేపల్లె గ్రామ పంచాయతీల వరిధిలో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జడ్పీటీసీ అభ్యర్థి పెద్దులపల్లి ప్రభాకర్‌కు మద్దతుగా సీపీఐ నాయకులు, కార్యకర్తలు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ సీపీఐ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ, బ్రహ్మంగారిమఠం మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సీపీఐ నిరంతరం పోరాటాలు చేస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం, రైతుల సమస్యలు, నిరుద్యోగం, పేదలకు ఇళ్ల స్థలాలు, ప్రభుత్వ సంక్షేమ వథకాల అమలు వంటి అనేక సమస్యలు ఇంకా పరిష్కారానికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు వచ్చినప్పుడు మాత్రమే కనిపించే నాయకత్వం కాకుండా, నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలువంచుకుంటూ, సమస్యల పరిష్కారం కోసం అధికారుల ఎదుట నిలబడి పోరాడే నాయకత్వం అవసరమని పేర్కొన్నారు. అలాంటి ప్రజా పోరాటాల నేపథ్యం



కలిగిన నాయకుడు సీపీఐ జడ్పీటీసీ అభ్యర్థి పెద్దులపల్లి ప్రభాకర్ అని అన్నారు. ప్రభాకర్ ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, ప్రజల తరపున అనేక సందర్భాల్లో పోరాటాలు నిర్వహించారని గుర్తుచేశారు. మండల అభివృద్ధితో పాటు ప్రతి గ్రామానికి సమాన ప్రాధాన్యత కల్పించడం, అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయడం, రైతులు, కార్మికులు, యువత, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజా ప్రతినిధిగా గళం విప్పడం ఆయన లక్ష్యమని తెలిపారు. ప్రజల ఓటు కేవలం ఒక వ్యక్తిని ఎన్నుకోవడానికి మాత్రమే కాకుండా, తమ గ్రామాల అభివృద్ధికి, తమ హక్కుల సాధనకు, తమ సమస్యల పరిష్కారానికి



ఉపయోగపడాలని వీరశేఖర్ పిలుపునిచ్చారు. డబ్బు, ప్రలోభాలకు లొంగకుండా ప్రజల పక్షాన నిలబడే నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు. కావున బ్రహ్మంగారిమఠం మండలంలోని ప్రజానీకం ఐక్యంగా నిలిచి సీపీఐ జడ్పీటీసీ అభ్యర్థి పెద్దులవల్లి ప్రభాకర్‌కు కంకి--కొడవలి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వీరశేఖర్ విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాలు, జిల్లా సమితి సభ్యులు ఇమ్మానుయేల్, పడిగే వెంకటరమణ, నాయకులు నఫ కేశవ చెన్నయ్య జాకోబు , పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు.

పులివెందులకు సాగు-తాగునీరు అందించింది ముమ్మాటికి చంద్రబాబు

-ఎర్రబెల్లి చెరువుకు నీరు అందిస్తామన్న ఎన్నికల వాగ్దానాన్ని నెరవేర్చాం

-వలు కేసులలో నిందితులైన మీతో నీతులు చెప్పించుకోవాల్సిన రావడం మా దౌర్భాగ్యం

-అవినాష్ రెడ్డి ఎక్కడ ఉంటే అక్కడ వినాశనమే

-వైయస్ అవినాష్ రెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డ టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి, ఆదినారాయణ రెడ్డి విమర్శలు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 30

పులివెందులకు తాగునీరు మరియు సాగునీరు అందించినది ముమ్మాటికి చంద్రబాబు నాయుడు అని, ఎర్రబెల్లి చెరువుకు నీరందిస్తామన్న ఎన్నికల వాగ్దానాన్ని నెరవేర్చింది మేమేనని, వివిధ కేసులలో ఆరోపణలు ఎదుర్కొంటున్న మీ నుండి సూక్తులు చెప్పించుకోవాల్సిన అవసరం లేదని, అవినాష్ రెడ్డి ఎక్కడ ఉంటే అక్కడ వినాశనమేనని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మరియు బీటెక్ రవి లు విమర్శించారు. శుక్రవారం పులివెందులలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ప్రొద్దుటూరు మున్సిపల్ చైర్ వర్సన్ అభ్యర్థి కొండారెడ్డి మరియు ఇతర నేతల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పాత్రికేయ సమావేశంలో ఎంపీ అవినాష్ రెడ్డి వ్యాఖ్యలపై వారు మండిపడుతూ ఎంపీ అవినాష్ రెడ్డి కనీస జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని వైకాపా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మున్సిపల్ ఎన్నికల అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల విషయాలకు సంబంధించి అధినేత ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరించడం జరిగిందని మున్సిపల్ ఎన్నికలకు దానికి సంబంధం లేదని, జడ్పిటిసి ఎన్నికల సందర్భంగా ఎర్రబెల్లి చేరుకు నీరు అందిస్తాం అన్న వాగ్దానాన్ని ఎన్నికల అనంతరం నెరవేర్చామని, పోలీసుల సహాయంతో లాడ్జిలు వసతి గృహాలు పొందాల్సిన దౌర్భాగ్యపు వరిస్థితులను మేము నృష్టించబోమని, అధికారంలో ఉన్నప్పుడు ఆదినారాయణ రెడ్డిని మరియు నన్ను అనేక విధాలుగా ఇబ్బంది పెట్టారని వాటన్నింటినీ ధైర్యంగా ఎదుర్కొని నిలబడ్డామని అంతేకానీ వారి భిక్ష ఏమాత్రం కాదని, సొంత బాబాయ్ కి సంబంధించి సంతావ సభ నిర్వహించుకుందామంటే అడ్డుకున్న పరిస్థితులు అనేక ఉన్నాయని, అధికారంలో ఉన్నప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి సింహాద్రిపురం మండల కేంద్రంలో దేవి రెడ్డి శివశంకర్



రెడ్డి పత్రాలు చించినది నిజమో కాదో తెలపాలని మీరు చేసిన దౌర్భాగ్య వనులకు అనేక సాక్షాలు కలవని పేర్కొన్నారు. ఆదినారాయణ రెడ్డి హాట్ కామెంట్స్: జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు సర్వం సిద్ధంగా ఉన్నామని, ఈనెల 17వ తేదీన నామినేషన్లు వేసేందుకు వచ్చి ఒక విధ్వంసం నృష్టించారని, టిడిపికి సపోర్టుగా పోలీసులు ఉన్నారంటూ చేసిన వ్యాఖ్యలలో వాస్తవం లేదని, 80% వైసీపీకి 20% టిడిపికి ఉందని చెబుతుంటే మీకు కనీసం టిడిపి ఓటర్లు ఎంత వర్సంటేజ్ ఉన్నారో మీకు తెలియదని, గత ఎన్నికలలో మాకు వచ్చిన వర్సెంటేజీ 27%, రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా చేస్తుండం కానీ మీకు హార్టికల్చర్ అనే పదానికి అర్థం తెలియదని, పేద ప్రజలకు అన్యాయం చేసి టిట్కో ఇండ్లను ఆపివేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి అని, సొంత చెల్లిని పక్కన పెట్టి ఆంధ్ర రాష్ట్ర ప్రజల అక్క చెల్లెమ్మలను ఆదుకుంటామనడం హాస్యాస్పదమని, కూటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక కంపెనీలు ఆంధ్రప్రదేశ్ వైపు అడుగులు వడుతున్నాయని, చికెన్ లో కమిషన్లు, చీని పంటలు సూట్ విధానాన్ని పెట్టి ఇక్కడి ప్రజలను దోచుకున్నారని, 1996 ఎన్నికల్లో మీరే ఓటమిపాల నుంచి తృటిలో గెలిచారని, వివేకానంద రెడ్డి హత్యను గుండెపోటుగా చిత్రీకరించిన చరిత్ర మీదేనని, మీరే కాదు మేము కూడా తెగించే వచ్చాం మేము కూడా మోచేతి వరకు మడత పెడతామని, వచ్చే ఎన్నికల్లో ఎంపీ , 11 ఎమ్మెల్యే సీట్లు కూడా పోతాయన్నారు, వైయస్ వివేకానంద రెడ్డి హత్య ఎవరు చేశారో ఇక్కడి ప్రాంతం వారికి అందరికీ తెలుసునని, ఎవరైనా వైఎస్ సునీతను అడిగితే ఆమె చెబుతుంది ఆమె తండ్రిని ఎవరు హత్య చేశారో అందరికీ తెలుసునని ఏమి ఏది ఏమైనప్పటికీ చంద్రబాబు చేసిన అభివృద్ధి నినాదంతోనే ఎన్నికల్లో విజయం సాధించబోతున్నామని ఇది తద్యమని పులివెందులలో కూడా పరాజయం పాలవుతున్న వైకాపా పార్టీ చేస్తున్న వనులతోనే ఇంతటి దౌర్భాగ్య వరిస్థితులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు.

21 నెలల పాటు సంకష్ట చవితి పూజలకు మహిళా మండలి సంకల్పం

- శ్రీ వాసవి దేవస్థానంలో మహాగణపతికి ప్రత్యేక పూజలు.. భక్తిశ్రద్ధలతో

సామూహిక సంకష్ట చవితి వ్రతం

వేంపల్లె అక్టోబర్ 30 (కదిలించే వార్త):

ప్రథమ పూజలు అందుకునే శ్రీ మహాగణపతికి వరుసగా 21 నెలల పాటు సంకష్ట చవితి పూజలు నిర్వహించాలని ఆర్యవైశ్య మహిళా మండలి సంకల్పించింది. ఇందులో భాగంగా శుక్రవారం వేంపల్లి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో మహిళా మండలి ఆధ్వర్యంలో శ్రీ వినాయక స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగ్యేశ్వరమ్మ మాట్లాడుతూ.. లోకకల్యాణం, ప్రజల సుఖసంతోషాలు, కుటుంబాల శ్రేయస్సును ఆకాంక్షిస్తూ 21 నెలల పాటు ప్రతి సంకష్ట చవితి రోజున స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించాలని సంకల్పించినట్లు తెలిపారు.ఆలయ పూజారి ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో స్వామివారికి అభిషేకం, అర్చన, గరికతో అష్టోత్తర పూజ, కథాశ్రవణం, సామూహిక సంకష్ట చవితి పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణపతిని భక్తితో ఆరాధించారు.ఈ కార్యక్రమంలో



ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బారావు, శ్రీ వాసవి కల్యాణ మండపం సభ్యులు, ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నీటి మునిగిన అదపాక ఎస్సీ కాలనీ..



-భాదితులను పరామర్శించి వసతి భోజన ఏర్పాట్లు చేసిన ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్ .

కదిలించే వార్త:- రణస్థలం



అదపాక గ్రామం లో ఉన్న గెడ్డ ప్రక్కన నివసిస్తున్న ఎస్సీ కాలనీ పూర్తిగా ముంపుకు గురైన ప్రాంతాన్ని ఎచ్చర్ల శాసన సభ్యులు గౌరవ శ్రీ నడుకుదిటి ఈశ్వరరావు పర్యవేక్షించి, బాధితులను సురక్షిత ప్రాంతానికి తరలించి, భోజన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరు భయపడవద్దని



భాదితులకు అండగా ఉండి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట టీడీపీ ఇంచార్జ్ లంక శ్యామలరావు, టీడీపీ మండల అధ్యక్షులు ముప్పిడి సురేష్ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. తుఫాన్ బాధితులు కూటమి ప్రభుత్వానికి స్థానిక శాసన సభ్యులు ఎన్ ఈ ఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు

వైసీపీ పెట్టిన అక్రమ కేసును కొట్టివేసిన జె బి శ్రీనివాసులు

-తిరుపతి రూరల్ కదిలించే వార్త 30 అక్టోబర్

తిరుపతి లో గత మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మన్యం శ్రీనివాస ప్రసాద్ ఏ జేబీ శ్రీనివాస్, విజయ్ కుమార్, వెంకట కీర్తి. గార్లపై అప్పటి వైసీపీ ప్రభుత్వం రాజకీయ కక్షతో, అక్రమంగా నమోదు చేయించిన తప్పుడు కేసును గౌరవ కోర్టు కొట్టివేస్తూ శుక్రవారం తీర్పు వెలువరించింది. 2022 మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో వైసీపీ నాయకులు చేస్తున్న అక్రమాలను, దొంగ ఓట్లు వేస్తున్న దాన్ని ప్రశ్నించారన్న అక్కసుతో, అప్పటి వైసీపీ ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, ఆయన కొడుకు భూమన అభినయ్ రెడ్డి, వైసీపీ నాయకులు పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకొని గా.ఎ. యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ లో అక్రమ కేసు నమోదు చేయించారు. ఈ కేసుపై గత 3 సంవత్సరాలు పైగా విచారణ జరగగా, ఈ రోజు గౌరవ న్యాయమూర్తి వాదనలు విని, సాక్ష్యాధారాలు పరిశీలించి నిందితులపై మోపిన అభియోగాలకు ఎలాంటి ఆధారాలు లేవు, ఈ కేసు రాజకీయ కక్ష సాధింపుతో పెట్టినదిగా భావిస్తూ కేసును కొట్టివేస్తున్నాము" అని తీర్పు చెప్పారు. ఈ సందర్భంగా తిరుపతి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, మేయర్ అభ్యర్థి జేబీ శ్రీనివాస్ మాట్లాడుతూ సత్యమేవ జయతే... గౌరవ 1ర్ ూజీవీజీజ కోర్టుకు నా కృతజ్ఞతలు. వైసీపీ ప్రభుత్వం అంటేనే కేసుల ప్రభుత్వం. వాళ్ల పాలనలో కేసు పెట్టని నాయకుడు లేడు. చంద్రబాబు మీదే అక్రమ



కేసు పెట్టిన వారు, మా లాంటి సామాన్య కార్యకర్తల మీద కేసులు పెట్టడం వారికి లెక్కానా. జ.జ.ఏ.శే. 1688/2022 అనేది ఒక కేసు నంబర్ కాదు, వైసీపీ కక్ష సాధింపుకు నిదర్శనం. పోలీస్ వ్యవస్థను వాడుకొని మాపై తప్పుడు కేసు పెట్టారు. మమ్మల్ని అరెస్ట్ చేయాలని, మా కుటుంబాలను భయపెట్టాలని చూశారు. కానీ ఇదే మున్సిపల్ కార్పొరేషన్ ఎలక్షన్ ముందు కోర్టు మేము నిర్దోషులమని తీర్పు చెప్పింది. నేను కరుణాకర్ రెడ్డి ని, అభినయ్ రెడ్డి ని సూటిగా ప్రశ్నిస్తున్నా. అక్రమ కేసులు పెట్టి మా జీవితాలతో ఆడుకున్నందుకు మీరు తిరుపతి ప్రజలకు ఏం సమాధానం చెప్తారు. తిరుపతి ప్రజలు గమనించాలి. అక్రమ కేసులు పెట్టే రౌడీ రాజ్యం కావాలా. న్యాయం కోసం పోరాడే కూటమి రాజ్యం కావాలా. నవంబర్ 1వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రజా కోర్టులో వైసీపీకి తగిన బుద్ధి చెప్పండని పిలుపునిచ్చారు.

ప్రజల నీరాజనం మధ్య ముగిసిన ఎన్నికల ప్రచారం మేయర్ అభ్యర్థి శ్రీనివాస్



తిరుపతి రూరల్ కదిలించే వార్త 30 అక్టోబర్

తిరుపతిలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారానికి చివరి రోజు తిరుపతి నగరం కూటమి జయహో నినాదాలతో హోరెత్తింది. ఎన్డీయే కూటమి మేయర్ అభ్యర్థి మన్యం శ్రీనివాస ప్రసాద్ ఏ జేబీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొర్లగుంట లో నిర్వహించిన భారీ ర్యాలీకి ప్రజల నుండి అపూర్వ స్పందన లభించింది. టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు భారీగా తరలిరావడంతో ర్యాలీ కనుల పండుగగా సాగింది. కూటమి నాయకులు, కార్యకర్తలు కదం తొక్కుతూ జేబీ శ్రీనివాస్ కు మద్దతుగా నినాదాలు చేశారు. ర్యాలీలో అడుగడుగునా మహిళలు హారతులు పట్టి, పూలమాలలతో జేబీ శ్రీనివాస్ కు ఘన స్వాగతం పలికారు. పలు చోట్ల స్థానికులు ఆయనకు ఘనంగా సన్మానాలు చేశారు. ఈ సందర్భంగా జేబీ శ్రీనివాస్ మాట్లాడుతూ...ప్రజలు ఇచ్చిన ఈ స్వాగతం నేను జీవితంలో మర్చిపోలేను. ఇది నాకు ఇచ్చిన స్వాగతం కాదు, కూటమి అభివృద్ధికి ఇచ్చిన నీరాజనం. తిరుపతి అభివృద్ధి ఎన్డీయే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం. తిరుపతి అభివృద్ధిపై సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక దృష్టి ఉంది. రాష్ట్రంలో, కేంద్రంలో మన ప్రభుత్వమే ఉంది, నగరంలో కూడా మన ప్రభుత్వం వస్తేనే నిధులు వస్తాయి, అభివృద్ధి జరుగుతుంది." గత వైసీపీ ప్రభుత్వ పాలనపై



తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గత వైసీపీ పాలనలో తిరుపతిని ఏం చేశారో అందరికీ తెలుసు. పవిత్రమైన తిరుపతిని గంజాయి క్షేత్రంగా మార్చారు. యువతను గంజాయికి బానిసలను చేశారు. టీడీఆర్ బాండ్ల పేరుతో వేల కోట్ల దోపిడీ చేశారు. పేదవాడి స్థలాన్ని కబ్జా చేశారు. ఒక్క బాండ్ పై కోట్లు దోచుకున్నారు. గత ఎన్నికల్లో రౌడీలు, గుండాలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారు. ఓటు వేయడానికి కూడా ప్రజలు భయపడే పరిస్థితి తెచ్చారు. ఇది ప్రజాస్వామ్యమా, రౌడీ రాజ్యమా అనేలా చేసారు. గతంలో మీరు ఇచ్చిన తీర్పు తో ఇంటికి వెళ్లారు.. ఇప్పుడు మళ్లీ రోడ్డు పైకి వచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించండి. మేయర్ అభ్యర్థిగా



నాకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి తిరుపతి భవిష్యత్తును కాపాడండి అని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే లు చంద్రగిరి పులివర్తి నాని, శ్రీకాళహస్తి బొజ్జల సుధీర్ రెడ్డి, పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, శావ్ ఛైర్మన్ రవి నాయుడు, తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి, తాతయ్యగుంట ఆలయ ఛైర్మన్ మహేష్ యాదవ్, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి నదాశివం, జనసేన ఎన్నికల పరిశీలకులు ఆరణి మదన్, కూటమి కార్పొరేటర్ అభ్యర్థులు, టీడీపీ, జనసేన, బీజేపీ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలి

-పోలింగ్ కేంద్రాల్లో భద్రత, సిబ్బంది నియామకం, బ్యాలెట్ బాక్సుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి

-రాష్ట్ర ఎన్నికల కమీషనర్ అనిల్ చంద్ర పునేట


-సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాల మోహరింపు జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త 30 అక్టోబర్

తిరుపతిలో మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ అనిల్ చంద్ర పునేట సంబంధిత ఎన్నికల అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం విజయవాడ నుండి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ శ్రీ అనిల్ చంద్ర పునేట నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కుఅన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, ఎన్నికల అబ్జర్వర్ ఎం. వరప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు తదితర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ప్రతి అధికారి తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు లేదా ఇతర వ్యక్తులు అభ్యంతరాలు వ్యక్తం చేసినా, సందేహాలు లేవనెత్తినా వెంటనే పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైన సందర్భాల్లో పోలీసుల సహాయం తీసుకోవాలని, పోలింగ్ ప్రక్రియకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని తెలిపారు. పోలింగ్ నిర్దీత సమయానికి ప్రారంభమయ్యేలా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని, పోలింగ్ సరళిని రిటర్నింగ్ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని



సూచించారు. 1,000కు పైగా ఓట్లు నమోదయ్యే అవకాశం ఉన్న పోలింగ్ కేంద్రాల్లో, ముఖ్యంగా మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటర్ల రద్దీ పెరిగే ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. రిజర్వ్ పోలింగ్ అధికారులను సిద్ధంగా ఉంచి, అవసరమైనప్పుడు వెంటనే సంబంధిత కేంద్రాలకు పంపించాలని తెలిపారు. పోలింగ్ చివరి గంటలో ప్రత్యేక అప్రమత్తత పాటించాలని, పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు అధిక సంఖ్యలో క్యూలో ఉన్నప్పుడు అదనపు పోలింగ్ అధికారులను నియమించి ఓటింగ్ ప్రక్రియ సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్యాలెట్ బాక్సుల వినియోగంపై పోలింగ్ సిబ్బందికి ముందుగానే అవగాహన కల్పించాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో రెండు పెద్ద బ్యాలెట్ బాక్సులతో పాటు అవసరాన్ని బట్టి అదనపు మీడియం లేదా చిన్న బ్యాలెట్ బాక్సును సిద్ధంగా ఉంచాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో ఎన్నికల ప్రచారానికి అవకాశం కల్పించకూడదని, ఓటర్లకు సమాచారం అందించేందుకు ఏర్పాటు చేసే సహాయ కేంద్రాల్లో ఓటరు పేరు, క్రమ సంఖ్య, పోలింగ్ స్టేషన్ నంబర్, చిరునామా వంటి



వివరాలు మాత్రమే ఉంచాలని, అభ్యర్థుల పేర్లు, పార్టీ గుర్తులు, ఫొటోలు లేదా ప్రచారానికి సంబంధించిన వివరాలు ఉండకూడదని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్న ఐదు ప్రాంతాల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. తిరుపతిలో ప్రత్యేకంగా స్ట్రైకింగ్ ఫోర్స్, రిజర్వ్ ఫోర్సులను అధిక సంఖ్యలో మోహరిస్తున్నామని, రాత్రి నుంచే షాడో పార్టీలను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. సమస్యాత్మక వ్యక్తులను ముందుగానే గుర్తించి బైండోవర్ చర్యలు చేపట్టామని, నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం నుంచే అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు. సిబ్బంది కొరత ఉన్న ప్రాంతాలకు ఇతర వనరుల నుంచి అదనపు బలగాలను రప్పించి నియమిస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా చంద్రగిరి, రైల్వే కోడూరు ప్రాంతాల్లోని హైపర్ సెన్సిటివ్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి అదనపు బలగాలను మోహరిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రాజీవ్ నగర్‌లో కూటమి ఎన్నికల ప్రచార జోరు

-బెస్త లక్ష్మీదేవి గెలుపే లక్ష్యంగా ఇంటింటికీ నేతల పర్యటన.. ఓటర్లను కలిసిన మహమ్మద్ షబ్బీర్, దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి





వేంపల్లె ద 30 (కదిలించే వార్త):

వేంపల్లె మండలంలో జడ్పీటీసీ ఎన్నికల ప్రచారం రోజురోజుకూ ఊపందుకుంటోంది. కూటమి జనసేన జడ్పీటీసీ అభ్యర్థి బెస్త లక్ష్మీదేవి విజయమే లక్ష్యంగా కూటమి నాయకులు క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని విస్తృతం చేస్తున్నారు. ఇందులో భాగంగా రాజీవ్ నగర్ కాలనీలో మాజీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి కాలనీలోని ప్రతి ఇంటికీ వెళ్లిన వారు ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ అభ్యర్థి బెస్త లక్ష్మీదేవికి మద్దతు ఇవ్వాలని కోరారు. జడ్పీటీసీ ఎన్నికల్లో ఆమెకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాలనీలోని ప్రజలతో మమేకమవుతూ ఎన్నికల ప్రచారాన్ని సాగించారు.ఎన్నికల సమయం సమీపిస్తుండటంతో కూటమి నాయకులు ప్రచార వ్యూహాలకు వదును పెడుతున్నారు. పట్టణంలోని వివిధ కాలనీలు, వీధుల్లో పర్యటిస్తూ ఓటర్లను నేరుగా కలుసుకుంటున్నారు. ఇంటింటి ప్రచారం ద్వారా ప్రజల మద్దతు కూడగట్టేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగుతున్నారు.రాజీవ్ నగర్ కాలనీలో సాగిన ఈ ప్రచార కార్యక్రమం వేంపల్లి మండలంలో కొనసాగుతున్న జడ్పీటీసీ ఎన్నికల ప్రచార సందడిని ప్రతిబింబించింది.

శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం-

పులివెందులలో పోలీసుల భారీ ఫ్లాగ్ మార్చ్

-5 కిలోమీటర్ల మేర సాగిన కవాతు.. ప్రజలకు భరోసా





పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 30:

సమీపిస్తున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ,ప్రజల్లో భద్రతాభావం కల్పించడమే లక్ష్యంగా పోలీసు శాఖ భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించింది. కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్,ఐపీఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు నేతృత్వంలో సుమారు 5 కిలోమీటర్ల మేర ఈ కవాతు కొనసాగింది. పులివెందుల పోలీస్ స్టేషన్ వద్ద ప్రారంభమైన ఈ ఫ్లాగ్ మార్చ్ పూలంగళ్ల సర్కిల్, పాత బస్టాండ్,పాల్ రెడ్డి మెమోరియల్,పార్నపల్లి రోడ్డు,ముద్దనూరు రోడ్డు మీదుగా పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా సాగి తిరిగి పోలీస్ స్టేషన్‌కు చేరుకుంది.పులివెందుల డి.ఎస్పీ బుక్కే మురళి నాయక్ పర్యవేక్షణలో, అర్బన్ సీఐ పురుషోత్తం రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రధాన కూడళ్లు,రద్దీ ప్రాంతాల్లో పోలీసులు మార్చ్ నిర్వహిస్తూ ప్రజలకు రక్షణపై పూర్తి భరోసా కల్పించారు. ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రకాల ముందస్తు భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు ఉన్నతాధికారులు తెలిపారు. ఓటర్లు ఎలాంటి భయం, ప్రలోభాలు లేకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.ఎన్నికల వేళ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని, పట్టణంలో నిరంతర నిఘా కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కవాతులో ప్రొద్దుటూరు డి.ఎస్పీ ఇ.బాలస్వామి రెడ్డి,ఆర్కే వ్యాలీ సీఐ శంకర్ రెడ్డి, పులివెందుల రూరల్ సీఐ శాంతి లాల్,వేంపల్లి సీఐ నరసింహులు,ప్రొద్దుటూరు వన్ టౌన్ సీఐ కొండారెడ్డిలతో పాటు సబ్ డివిజన్ పరిధిలోని పలువురు ఎస్.ఐలు,భారీ సంఖ్యలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి ఆకాంక్ష మీ వంతు, నెరవేర్చడం మా వంతు

-అందరి అభిప్రాయాలతోనే పట్టణ అభివృద్ధికి ప్రణాళికలు

-పుర ప్రజలకు పిలుపునిచ్చిన బీటెక్ రవి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 30



పులివెందుల పట్టణ పరిధిలో అభివృద్ధి ఆకాంక్ష ప్రజలదైతే వాటిని నెరవేర్చే బాధ్యత కూటమి ప్రభుత్వాన్నిదని, పుర పోరులో తూగుట్ల గీతా కుమారి విజయానికి సహకరించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ , లోకేష్ బాబు మంచి సంకల్పంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని పరిపాలన సాగిస్తున్నారని, వారి నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తూ పులివెందుల మున్సిపాలిటీని అత్యధిక మెజార్టీతో గెలిపించి వారికి బహుమతిగా ఇవ్వాలని, కూటమి ప్రభుత్వం ద్వారా పులివెందుల పట్టణ అభివృద్ధి సాధ్యమని, అస్తవ్యస్త విధానాలకు స్వస్తి పలికి భావితరాల భవిష్యత్తుకు భరోసా కల్పించే విధంగా వారి ఆలోచనల మేరకే అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేసి ఆచరణలోకి తీసుకువస్తామని పులివెందుల పుర ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఒక్క అవకాశం ఇచ్చి తమ అభివృద్ధి ఆకాంక్షను నెరవేర్చుకోవాలని పిలుపునిచ్చారు.

సైకిల్ గుర్తుకే ఓటు ప్రచారం టిడిపి కార్పొరేటర్. విజయలక్ష్మి. ప్రచారం



తిరుపతి కదిలించే వార్త 30 అక్టోబర్

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఆఖరి రోజు ఎన్నికల్లో 45వ వార్డు అభ్యర్థి విజయలక్ష్మి అశోక్ నగర్ లో ప్రచారం వరుస సంఖ్య 2 మేయర్ సైకిల్ గుర్తుకే మన ఓటు వేయవలెను విజయలక్ష్మి కార్పొరేటర్ కి వరుస సంఖ్య2 ఓటేసి గెలిపించాలని ప్రార్థించారు బిజెపి సీనియర్ నాయకుడు నవీన్ కుమార్ రెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు 45 వ వార్డు ప్రతి ఇంటికి పోయి సైకిల్ గుర్తుకే ఓటు ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు టిడిపి నాయకులు మన్యం శ్రీనివాసులు.యువరాజ్. ముని శంకర్. గోవిందు. సుబ్రహ్మణ్యం రెడ్డి. సూరి. సురేష్. సూరి కుమార్. మోహన్. రాము.భూషణం. వరలక్ష్మి. అనిత. మాధవి అబ్జర్వేషన్ సూరి. లక్ష్మీనారాయణ కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు

టీటీడీకి రూ.20 లక్షలు విరాళం



తిరుమల కదిలించే వార్త 30 అక్టోబర్

తిరుమలలో శ్రీవారి కింహైదరాబాద్ కు చెందిన శ్రీనివాస సప్లై చైన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ శుక్రవారం టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందించింది. అదేవిధంగా హైదరాబాద్ కు చెందిన శ్రీ ధర్మ తేజ అనే భక్తుడు టీటీడీ బర్డ్ ట్రస్టుకు రూ. 10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు దాతల తరపున టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ నన్నపనేని సదాశివరావు తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ శ్రీ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీలను అందజేశారు.

కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి : ఎమ్మెల్యే డాక్టర్ థామస్



చిత్తూరు రూరల్ కదిలించే వార్త 30 అక్టోబర్

గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలంలో ఎంపీటీసీ మరియు జెడ్పిటిసి అభ్యర్థులతో కలిసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రభుత్వం చేసిన అభివృద్ధిని మరియు పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తున్న ప్రభుత్వ విప్ మరియు గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్

టీటీడీ రవాణా విభాగంలో భక్తిశ్రద్ధలతో ఆయుధ పూజ



తిరుమల కదిలించే వార్త 30 అక్టోబర్

తిరుమలలోదివాహనాలు, యంత్ర పరికరాలకు సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు టీటీడీ రవాణా విభాగంలో శుక్రవారం ఆయుధ పూజ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, జేఈవో విద్య, ఆరోగ్యం . ప్రభల గోపీనాథ్ పాల్గొన్నారు. రవాణా విభాగానికి చేరుకున్న చైర్మన్, ఈవో, జేఈవోలకు విభాగాధిపతి రాము ఆధ్వర్యంలో అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయుధ పూజలో భాగంగా రవాణా విభాగానికి చెందిన వాహనాలు, యంత్ర పరికరాలకు శాస్త్రోక్తంగా పూజలు చేసి, సర్వతోముఖాభివృద్ధి, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు. పూజల అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా రవాణా విభాగం జీఎం రాము చైర్మన్, ఈవో, జేఈవోలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు నరేష్ కుమార్, ట్రాన్స్‌పోర్ట్ డీఎం శ్రీమతి లక్ష్మీ ప్రసన్న, డీఐ మోహన్, పలువురు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

నీట మునిగిన పంట పొలాల పరిశీలించిన జగ్గంపేట వ్యవసాయ శాఖ అధికారి ఎస్. నరసింహ







జగ్గంపేట,అక్టోబర్ 30 (కదిలించే వార్త):

కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం మర్రిపాక గ్రామంలో ఆర్నబ్ తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి ఎన్. నరసింహ పరిశీలించారు.తుఫాన్ కారణంగా వంటలకు జరిగిన నష్టాన్ని పరిశీలించి, రైతులకు పలు సూచనలు చేశారు. ప్రతి గ్రామంలోని వ్యవసాయ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి వంట నష్టం వివరాలను అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదిస్తారని తెలిపారు.ముఖ్యంగా నీరు నిల్వ ఉన్న పొలాల్లో మురుగు కాలువల ద్వారా నీటిని బయటకు పంపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు మండలం ధర్మవరం వద్ద రూ.1.35 కోట్ల గంజాయి పట్టివేత

-270.175 కిలోల గంజాయి స్వాధీనం
-ఇద్దరి అరెస్ట్ మరో ప్రధాన నిందితుడు పరారీ
-వివరాలు వెల్లడించిన సీఐ బి ఎస్ అప్పారావు ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం
-ఈగల్ టీంను అభినందించిన సీఐ బిఎస్ అప్పారావు

ప్రత్తిపాడు,అక్టోబర్ 30 (కదిలించే వార్త):

ఒడిశా రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతం నుంచి మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న రూ.1.35 కోట్ల విలువైన 270.175 కిలోల గంజాయిని ఈగల్ టీంకు వచ్చిన సమాచారంతో ప్రత్తిపాడు ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో నిబ్బంది తనిఖీలు చేసి పట్టుకున్నారు.ఈ సందర్భంగా సీఐ బి ఎస్ అప్పారావు మాట్లాడుతూ ధర్మవరం గ్రామ శివారులోని జాతీయ రహదారి-16పై శుక్రవారం ఉదయం నిర్వహించిన దాడుల్లో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి ఎనిమిది బస్తాల్లో ఉన్న గంజాయితో పాటు రెండు ఆధార్ కార్డులను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ బి ఎస్ అప్పారావు తెలిపారు. నిందితులు అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం బెన్నభూపాలపట్నం గ్రామానికి చెందిన ఆదిరాజు నాయుడు (24), అప్పలనాయుడు కుమారుడు, పోతురాజు మణికంఠ అలియాస్ స్వామి (24), దివంగత చంద్రరావు కుమారుడిగా గుర్తించనట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి ఎనిమిది బస్తాల్లో ఉన్న 270.175 కిలోల గంజాయితో పాటు రెండు ఆధార్ కార్డులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో మరో ప్రధాన నిందితుడు పరారీలో ఉన్నాడని, అరెస్టయిన ఇద్దరినీ ప్రత్తిపాడు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచనున్నట్లు పేర్కొన్నారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై సమాచారం తెలిసినవారు 1972 నంబర్‌కు



తెలియజేయాలని కోరారు. గంజాయి నిర్మూలనకు ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ దాడుల్లో కీలకంగా వ్యవహరించిన ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం, పోలీసు సిబ్బంది, ఈగల్ టీం సభ్యులను, వీఆర్వోలు ఈశ్వరి, పద్మినిలను అభినందించారు.

మాట చెప్పాం.. చేస్తున్నాం.. చేస్తాం కూడా

-కూటమి గెలుపుతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం
-ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్న పరిటాల సునీత, చైతన్య కిషోర్
-ఆర్నబ్ తుఫాన్ ముప్పుపై ప్రభుత్వం ముందే అప్రమత్తమైందన్న సునీత, చైతన్య కిషోర్

రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 30:

ఎన్నికల ముందు హామీలు ఇచ్చాం.. చెప్పిన మాట ప్రకారం చేస్తున్నాం.. భవిష్యత్ లో చేస్తూనే ఉంటామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, రాప్తాడు నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ చైతన్య కిషోర్ అన్నారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో మేయర్, చైర్‌పర్సన్ మరియు జడ్పీటీసీ, ఎంపీటీసిలను గెలిపించాలని వారు కోరారు. అభ్యర్థుల నాయకత్వ సామర్థ్యాలు, అభివృద్ధి దార్శనికతను వివరించడంతో పాటు ఎన్డీయే ప్రభుత్వ విజయాలను వివరించారు. సూపర్ సిక్స్ హామీలు, మెగా డీఎస్సీ సహా ఇచ్చిన ప్రతి మాటను ఎన్డీయే ప్రభుత్వం నిలబెట్టుకుందని.. రాబోయే రోజుల్లోనూ నిరంతర సంక్షేమం, అభివృద్ధికి కూటమి పూర్తిగా కట్టుబడి ఉందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. నిరంతర అభివృద్ధి, సంస్కరణలను సమర్థవంతంగా అమలు చేయాలంటే సుస్థిరమైన ప్రభుత్వం ఎంతైనా అవసరమని ఓటర్లకు సూచించారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన, ప్రజాసేవ వట్ల కూటమికి ఉన్న అంకితభావాన్ని వివరిస్తూనే, గత ప్రభుత్వ విధ్వంసకర పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లామన్నారు. కూటమిలోని మూడు పార్టీల ద్వారా ప్రజాసేవ వట్ల అంకితభావం, నిజాయితీ ఉన్న యువ, విద్యావంతులైన అభ్యర్థులకు కల్పిస్తున్న అవకాశాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. అభివృద్ధిని వేగవంతం చేయడానికి, సంక్షేమ పథకాల పంపిణీని మెరుగువరచడానికి కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాల మధ్య సమన్వయం ఎంతో అవసరం అన్నారు. ప్రస్తుతం ఎదురైన 'అర్నబ్' తుఫాను ముప్పును ఎదుర్కోవడంలో ప్రభుత్వం చూపిన ముందస్తు సన్నద్ధత, నిరంతర పర్యవేక్షణ మరోసారి స్పష్టంగా కనిపించిందన్నారు. జిల్లా యంత్రాంగాలతో



సమన్వయం, మరియు సకాలంలో తీసుకున్న చర్యలను ప్రజలకు వివరించారు. ప్రజల భద్రత, సహాయక చర్యలకే ప్రభుత్వం పెద్దపీట వేసిన తీరును తెలియజేశారు. సమర్థవంతమైన స్థానిక పాలన, వేగవంతమైన అభివృద్ధి కోసం ఓటర్లందరూ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కూటమి నేతలు విజ్ఞప్తి చేశారు.

పసుపుమయమైన మాలయనూరు













-కూటమి జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల ఎన్నికల ప్రచారానికి భారీగా తరలివచ్చిన పసుపు సైనికులు
- ఈ ప్రాంత ప్రజలను కళ్లల్లో పెట్టుకుని చూసుకుంటా..ఎమ్మెల్యే అమిలినేని
- సాగు, తాగు నీళ్లు లేకపోవడానికి వైసీపీ నిర్లక్ష్య పాలనే కారణం
- వైసీపీ మట్కా వ్యాపారికి టికెట్ ఇస్తే టీడీపీ సామాన్య రైతు కూలీని జడ్పీటీసీ అభ్యర్థిగా ముందుకు తీసుకువచ్చాం..
-అభివృద్ధి జరగాలంటే కూటమి అభ్యర్థులకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించండి
-జంబగుంపుల ప్రాంతంలో రిజార్వాయర్ నిర్మాణం కోసం అటవీ శాఖ అనుమతులు రావాల్సి ఉంది

కళ్యాణదుర్గం నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 30 :

వైసీపీ పార్టీ మట్కా వ్యాపారం చేసి ప్రజల సొమ్ము కోళ్లగొడుతూ ఆ సొమ్ముంత కర్ణాటకలో పెట్టుబడులు పెడుతున్న వ్యక్తికి జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీలో నిలిపితే నారా చంద్రబాబు నాయుడు గారు మాత్రం సామాన్య రైతు కూలీని కూటమి అభ్యర్థిగా నిలిపామని అభివృద్ధి జరగాలి అంటే కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు..నేడు కుందుర్పి మండలం మాలయనూరు గ్రామంలో కూటమి జడ్పీటీసీ అభ్యర్థి జీఎల్ ప్రభావతి, 15 మంది ఎంపీటీసీ అభ్యర్థుల తరుపున ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు ఎన్నికల ప్రచారం నిర్వహించగా గ్రామం మొత్తం భారీగా తరలివచ్చిన పసుపు సైనికులతో నిండి పోగా గజమాలలతో, డప్పులు, డ్రమ్స్ కొడుతూ పూలవర్షం కురిపించి ఘన స్వాగతం వలికారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు మాట్లాడుతూ గత వైసీపీ పాలకుల నిర్లక్ష్య పాలన కారణంగా మన ప్రాంతానికి సాగునీరు రావడం ఆలస్యం కావడమే కాకుండా తాగునీటికి కూడా ఇబ్బందులు వచ్చాయన్నారు.వైసీపీ ప్రభుత్వంలో పంచాయతీలకు ఒక్క రూపాయి నిధులు ఇవ్వకుండా గాలికి వదిలేస్తే కూటమి ప్రభుత్వం వచ్చాక పవన్ కళ్యాణ్ పంచాయతీలకు మూడు సార్లు నిధులు కేటాయించి జీవం పోస్తే వైసీపీ సర్పంచులు అడ్డగోలుగా దొంగ బిల్లులు పెట్టుకుని ఖాజానా ఖాళీ చేశారని, జంబగుంపుల ప్రాంతంలో రిజర్వాయర్ నిర్మాణం కోసం ఇప్పటికే ప్రతిపాదనలు వంపడం జరిగిందని, కేవలం అటవీ శాఖ నుంచి అనుమతులు మాత్రమే రావాల్సి ఉందని, జనవరిలో ముఖ్యమంత్రి మన కళ్యాణదుర్గం ప్రాంతానికి వస్తారని అదే రోజున ఆయన చేతనే ప్రకటన చేయించవచ్చన్నారు, జనవరిలోనే కొత్త పింఛన్లు కూడా ఇవ్వబోతున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా 19 మున్సిపాలిటీలు ఏకగ్రీవం అయ్యాయని, మన కళ్యాణదుర్గంలో కూడా చాలా మంది వైసీపీ అభ్యర్థులు విత్ డ్రా చేసుకుంటాం ఏకగ్రీవంకు మద్దతు ఇస్తామంటే అందుకు తాను ఒప్పుకోలేదని ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో పోటీ చేసి ప్రజల మద్దతుతో గెలుస్తామన్నారు.ఎన్నికల ముందు జగన్ రెడ్డి ఎక్కడా కూడా ఏకగ్రీవాలు జరగకూడదని ఆలా జరిగిన చోట ఎమ్మెల్యే అభ్యర్థిని మారుస్తామని చెప్పాడని ఇప్పుడు ఏకంగా పులివెందులలో అన్ని ఏకగ్రీవం అయ్యాయని మరి జగన్ కూడా ఎన్నికల్లో పోటీ చేయడా అని ప్రశ్నించారు.

కొత్తచెర్వు జెడ్పీ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



కొత్తచెర్వు, కదిలించే వార్త,అక్టోబర్, 30:

పుట్టపర్తి ఎంపిడిఓ కార్యాలయంలో జరుగుతున్న పుట్టపర్తి రూరల్ మండల ఎంపిటిసి,జెడ్పిటిసి ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ నేరుగా సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ వేయడానికి వచ్చే ఓటర్లకు హెల్ప్ డెస్క్ ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు.పోస్టల్ బ్యాలెట్ కవర్లు,డిక్లరేషన్ ఫారమ్‌లలో నమోదు చేయాల్సిన వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా సరైన పద్ధతిలో పూరించేలా ఓటర్లకు మార్గదర్శనం చేయాలన్నారు. సరైన అవగాహన కల్పించడం వల్ల ఓటర్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా, చిన్న చిన్న పొరపాట్ల వల్ల ఓట్లు చెల్లకుండా పోకుండా కాపాడవచ్చునని స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో రమేష్ బాబు (రిటర్నింగ్ అధికారి,పుట్టపర్తి) ఎంపిడిఓ నరేష్ కృష్ణ పోలింగ్ కేంద్రం పర్యవేక్షకులు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

‘ఫ్యాన్ గుర్తు’కు ఓటు వేయండి....







-వైసీపీ మేయర్ అభ్యర్థి సి.రమేష్ గౌడ్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 30 :

అనంతపురం కార్పొరేషన్ పరిధిలోని 19వ డివిజన్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, వైసీపీ మేయర్ అభ్యర్థి సి.రమేష్ గౌడ్, కార్పొరేటర్ అభ్యర్థి సుకేష్ వైసీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రచారం నిర్వహించారు.

మల్లేపల్లిలో జోరుగా వైసీపీ ఎన్నికల ప్రచారం

-ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఓటర్లకు అభ్యర్థన







గండేపల్లి,అక్టోబర్ 30 (కదిలించే వార్త)

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది. గండేపల్లి మండలం జెడ్పీటీసీ అభ్యర్థిని గొర్రెల భవాని శివకు మద్దతుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామంలోని వీధి వీధినా వర్యటిస్తూ ఇంటింటి ప్రచారాన్ని ఉధృతం చేశారు.ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ, గొర్రెల భవాని శివను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. మాజీ మంత్రి తోట నరసింహం ఆశీస్సులతో బరిలో నిలిచిన అభ్యర్థినికి ప్రజల మద్దతు తెలపాలని కోరుతున్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి విజయాన్ని అందించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామంలోని ప్రతి వీధిలోనూ ప్రచార కార్యక్రమాన్ని కొనసాగిస్తూ, ఓటర్లను నేరుగా కలుస్తూ పార్టీ శ్రేణులు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నాయి.గొర్రెల భవాని శివ విజయమే లక్ష్యంగా వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశారు.

గల్లీ స్థాయి ఎన్నికలకు ఢిల్లీ స్థాయి లీడర్ లా !









- మంత్రి సత్య కుమార్ ధర్మవరం ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలు ఏమైనాయి

- నగర అభరుద్ధికి నిబద్ధతతో పనిచేస్తాం

- ఇచ్చిన హామీలు అమలు చేస్తాం కాబట్టే టవర్ క్లాక్ సెంటర్ లో బాండ్ పేపర్ పై సంతకాలు చేస్తున్నాం

- వైసీపీ మేయర్ అభ్యర్థి చిట్టూరి రమేష్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 30 :

అనంతపురం నగర పాలక సంస్థ ఎన్నికల్లో కూటమి నేతలకు ఓటమి భయం పట్టుకుందని, అందుకే ఢిల్లీ స్థాయి నేతలను దిగుమతి చేసుకుని అసత్య ప్రచారాలు, ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి గెలవాలని చూస్తున్నారని వైసీపీ మేయర్ అభ్యర్థి చిట్టూరి రమేష్ గౌడ్ విమర్శించారు. ఎన్నికల్లో ఇస్తున్న హామీలపై నగరానికి చెందిన ఏజీ అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో పోటీ చేస్తున్న అభ్యర్థుల నుండి టవర్ క్లాక్ వద్ద బాండ్ పేపర్ పై సంతకాలు చేయించారు. ఈ సందర్భంగా వైసీపీ మేయర్ అభ్యర్థి చిట్టూరి రమేష్ మాట్లాడుతూ.. నిజాయితీతో, నిబద్ధతతో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్న సంకల్పంతో ఉన్నాం కాబట్టే ధైర్యంగా బాండ్ పేపర్ పై సంతకాలు చేస్తున్నామన్నారు. కూటమి అభ్యర్థి ఆచరణ సాధ్యం కానీ, అసత్య వాగ్దానాలు చేస్తున్నారు కాబట్టే బాండ్ పేపర్ పై సంతకాలు చేసేందుకు ముందుకు రావడం లేదన్నారు. కూటమి నేతలకు అభ్యర్థుల ప్రకటన నుండి మ్యానిఫెస్టో వరకు ఏ విషయం పైనా క్లారిటీ లేదని ఎద్దేవా చేశారు.స్థానికునిగా ప్రజల ఇబ్బందులు, అవసరాలు, సమస్యలు తెలిసిన వ్యక్తిగా ఆయా సమస్యలు, అవసరాలు తీర్చే దిశగా తమ హామీలు ఇచ్చామన్నారు.అయితే గత 50 ఏళ్లలో ఎప్పుడూ లేని రీతిలో ప్రస్తుత ఎన్నికలలో ప్రజలలో బయోత్పాతం నెలకొల్పేలా బీజేపీ నేతలు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వలు జిల్లాల నుండి బయటి వ్యక్తులను రప్పించడంతో పాటు ఢిల్లీ నుంచి కూడా నేతలను దిగుమతి చేసుకుంటున్నారని ఆయన విమర్శించారు. బీజేపీని గెలిపిస్తే అవి చేస్తాం ఇవి చేస్తాం అని చెప్పుకుంటున్న మంత్రి సత్య కుమార్ గత ఎన్నికల సమయంలో ధర్మవరం ప్రజలకు ఇచ్చిన హామీలను రెండున్నరేళ్లలో ఎందుకు అమలు చేయలేదని అయన ప్రశ్నించారు. ఓట్ల కోసం బీజేపీ నేతలు ఇస్తున్న అపద్దపు హామీలను నగర ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని ఇప్పటికే జిల్లా ఎస్పీని కోరామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ఎన్నికలు జరిపిస్తామని డిఐజి, జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారన్నారు. నగర ప్రజలు కూడా విజ్ఞతతో ఆలోచించి వైసీపీ మేయర్ స్థానంతో తోపాటు వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థుల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మేయర్ అభ్యర్థి సి.రమేష్ తో పాటు సాకే చంద్రను గెలిపించండి....

-ఎన్నికల ప్రచారంలో అనంత, మేయర్ అభ్యర్థి సి.రమేష్.









అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 30 :

39వ డివిజన్ లో మేయర్ అభ్యర్థి సి.రమేష్, 39వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి సాకే చంద్రశేఖర్ తో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి.

- అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన స్థానిక ప్రజలు

ప్రజలతో మమేకమవుతూ ఈ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున 39వ డివిజన్ కార్పొరేట్ అభ్యర్థిగా పోటీ చేయుచున్న సాకే చంద్రను గెలిపించాలని కోరిన అనంత వెంకటరామిరెడ్డి. ఇంటింటికీ వెళ్లి గత ఐదేళ్ల పాలనను, ఈ రెండున్నరేళ్ల పాలనను వివరించిన నాయకులు చంద్రబాబు ఇచ్చిన హామీలు..అమలు చేయని వైనాన్ని, నిత్యావసర సరుకుల ధర పెరుగుదలను గుర్తు చేసిన నాయకులు. అనంతపురం అభివృద్ధి వైయస్సార్ సీపీ తోనే సాధ్యం అంటూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తే అనంతపురం నగరాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామన్న మేయర్ అభ్యర్థి సి.రమేష్

పుట్టపర్తి అభివృద్ధి, ప్రజల భవిష్యత్తు కోసం కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి: ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



















పుట్టపర్తి నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 30 :

పుట్టపర్తి నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా, ఆర్థికంగా రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి పట్టణ సమగ్రాభివృద్ధికి ప్రజలు సహకరించాలని పుట్టవర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు.ఎపుట్టపర్తి మున్సిపల్ ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన ముగింపు ర్యాలీకి ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తల నుంచి అపూర్వ స్పందన లభించిందని తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో పుట్టవర్తి అభివృద్ధికి మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది : 2019 నుంచి 2024 వరకు వైఎస్సార్సీపీ పాలనలో రాష్ట్రం అనేక రంగాల్లో వెనుకబడిందని, అవినీతి, అక్రమాలు, ఆర్థిక విధ్వంసంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. లిక్కర్ స్కామ్, రుషికొండ ప్యాలెస్ వంటి అంశాలను ప్రస్తావిస్తూ రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని ప్రజలు గుర్తించాలని అన్నారు. రాష్ట్రంలో మార్పు కోరుకున్న ప్రజలు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంపై నమ్మకంతో కూటమికి అఖండ విజయాన్ని అందించారని తెలిపారు. సంక్షేమానికి చిరునామా కూటమి ప్రభుత్వం : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు రూ.4,000, రూ.6,000, రూ.15,000 వరకు పింఛన్లు అందించడం, తల్లికి వందనం వథకం ద్వారా విద్యార్థుల తల్లులకు ఆర్థిక సహాయం, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు రూ.20,000 ఆర్థిక సాయం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి కార్యక్రమాలు ప్రజలకు అండగా నిలుస్తున్నాయని వివరించారు. చంద్రబాబు నాయకత్వంలో ఏపీకి పెట్టుబడుల వెల్లువ: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని, దేశవ్యాప్తంగా వస్తున్న అభివృద్ధి పెట్టుబడుల్లో 28 శాతం రాష్ట్రానికి రావడం ఆయన నాయకత్వ సామర్థ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం రూపురేఖలు మార్చనున్న భారీ ప్రాజెక్టులు: పుట్టపర్తి నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు పలు కీలక ప్రాజెక్టులను తీసుకువస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. దం గర్వకారణమని తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా పుట్టవర్తి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2. మహిళలకు ఉపాధి -- మహాజన్ ఇండస్ట్రీస్: పుట్టవర్తి మండలంలోని పెడబల్లి సమీవంలో 20 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు కానున్న మహాజన్ ఇండస్ట్రీస్ జీన్స్ తయారీ యూనిట్ ద్వారా స్థానిక మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. 3. రిలయన్స్ సోలార్ ప్రాజెక్టు: సుమారు రూ.51,300 కోట్ల పెట్టుబడితో, 31,750 ఎకరాల విస్తీర్ణంలో 6,600 మెగావాట్ల సామర్థ్యంతో ఏర్పాటు కానున్న రిలయన్స్ సోలార్ ప్రాజెక్టు పుట్టపర్తి అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 4,500 మందికి ప్రత్యక్షంగా, మరో 2,000 మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే స్థానిక యువతకు ఉద్యోగాలు, మహిళలకు ఉపాధి, వ్యాపారులకు అవకాశాలు పెరిగి పుట్టపర్తి ఆర్థికంగా మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ప్రజల ఓటే పుట్టపర్తి భవిష్యత్తుకు పునాది: మన పిల్లల భవిష్యత్తు బాగుండాలన్నా, మన పట్టణం అభివృద్ధి వథంలో ముందుకు సాగాలన్నా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. మహాభారతంలో అర్జునుడికి పక్షి కన్ను మాత్రమే కనిపించినట్లుగా, పోలింగ్ బూత్‌లో ఓటు వేసే సమయంలో ప్రజల దృష్టి కూటమి అభ్యర్థుల గుర్తులపైనే ఉండాలని పిలుపునిచ్చారు. నవంబర్ 1వ తేదీన జరగనున్న పుట్టపర్తి మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 28 వార్డుల్లో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కూటమి అభ్యర్థులకు కేటాయించిన సైకిల్, గ్లాస్, కమలం గుర్తులపై ఓటు వేసి విజయాన్ని అందించాలని కోరారు. జనసేన పార్టీ తరఫున మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బోయ మేకల ఈశ్వర్ ని భారీ మెజారిటీతో గెలిపించి పుట్టపర్తి పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని ప్రజలను అభ్యర్థించారు. చివరిగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తనకు, తన కుటుంబానికి పుట్టపర్తి ప్రజలు అందించిన ఆదరణ, అభిమానాన్ని ఎన్నటికీ మరువలేనని, ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల ఆశీస్సులతో పుట్టపర్తిని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలపడమే తన లక్ష్యమని భారీ బహిరంగ సభలో స్పష్టం చేశారు.

మీ అమూల్యమైన ఓటుతో నన్ను ఆశీర్వదించండి..!

-వైయస్సార్సీపి మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్



అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 30 :

మన అనంతపురం నగరం అభివృద్ధి కోసం... ప్రజల సంక్షేమం కోసం మీ ముందుకు వస్తున్నాను. మీ ఆదరణే నా బలం... మీ ఆశీర్వాదమే నా విజయం! ప్రజాసేవే నా లక్ష్యం... మీ సమస్యల పరిష్కారమే నా బాధ్యత! మీ సమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, మన అనంతపురం నగర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని మాటిస్తున్నాను. 3వ నంబర్‌లో ఫ్యాన్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

అర్బన్ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా మద్యం దుకాణాల మూసివేత

-జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్..



అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, అక్టోబర్ 30 :

జిల్లాలో అర్బన్ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా మద్యం దుకాణాలను మూసివేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురము మున్సిపల్ కార్పొరేషన్ మరియు దాని 5 కి.మీ. పరిధిలో, గుత్తి మునిసిపాలిటీ మరియు దాని 5 కిలోమీటర్ల పరిధిలో, గుంతకల్ మునిసిపాలిటీ మరియు దాని 5 కిలోమీటర్ల పరిధిలో, తాడిపత్రి మునిసిపాలిటీ మరియు దాని 5 కిలోమీటర్ల పరిధిలో, కళ్యాణదుర్గం పురపాలక సంఘం మరియు దాని 5 కిలోమీటర్ల పరిధిలో, రాయదుర్గం పురపాలక సంఘం మరియు దాని 5 కి.మీ. పరిధిలో ఎన్నికల పోలింగ్ సందర్భంగా 30/10/2026న సాయంత్రం 05:00 గంటల నుంచి 01/11/2026 వరకు, 02వ తేదీన రీపోలింగ్ ఉంటే ఆరోజు మరియు 03/11/2026 ఓట్ల కౌంటింగ్ వరకు మద్యం అమ్మకాలు (లిక్కర్ షాపులు, బార్లు, మిలిటరీ క్యాంటీన్, ఎ1 లైసెన్సులు, కల్లు దుకాణాలు (ఎ2 మరియు ఎ3 షాపులు) మరియు డిస్టిలరీలు (బ్రూవరీలు)పై నిషేధాన్ని అమలు చేయడం జరుగుతుందని, వాటిని మూసివేయడం జరుగుతుందని తెలిపారు.

క్రీడా రంగానికి ఒక వరం మంచో ఫెర్రర్

-ఆర్డీటీ క్రికెట్ టాలెంట్ హంట్ అండర్-18 సత్యసాయి జిల్లా ఎంపికలు ప్రారంభం

-మచ్చా రామలింగారెడ్డి చైర్మన్, ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ







అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 30 :

జిల్లా నుంచి రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి క్రికెటర్లను తయారు చేయడమే లక్ష్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి యువ క్రీడాకారులను క్రికెటర్లను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో వారిని గుర్తించి ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్న మంచో ఫెర్రర్ జిల్లాకు ఆర్డిటి ఒక వరం లాంటిది అని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మించి క్రికెట్ రంగంలో జిల్లాకు ప్రత్యేక స్థానం తీసుకొచ్చిన ఘనత ఆర్డీటీదే అని నిత్యం క్రీడారంగ అభివృద్ధి కోసం ఆర్డీటి డైరెక్టర్ మంచో ఫెర్రర్ విశేషంగా కృషి చేస్తున్నారని ఎందరో రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయి క్రికెటర్లను తయారు చేయడంలో ఆర్డిటి పాత్ర ఎనలేనిదని మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ అన్నారు. అనంతపురం నగరంలో ఆర్డిటి ఆధ్వర్యంలో రూరల్ క్రికెట్ టాలెంట్ అండర్ 18 రెండవ దశ ఎంపిక కార్యక్రమం అనంత క్రీడా మైదానం నందు శుక్రవారం ఉదయం ప్రారంభమైంది సత్యసాయి జిల్లా వ్యాప్తంగా అండర్ 18 యువ క్రికెటర్లు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా మచ్చ రామలింగారెడ్డి చైర్మన్ ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ, సెలక్షన్ కమిటీ సభ్యులు ఇంతియాజ్, యోగానంద, వెంకటేష్ ఆర్డిటి కోఆర్డినేటర్ ప్రవీణ్ ఆర్డిటి క్రికెట్ కోచ్లు రఫీ, హరినాథ్ రెడ్డి, విజయరాజు తదితరులు పాల్గొన్నారు అన్వేషణలో భాగంగా క్రికెట్ టాలెంట్ హంట్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి యువ క్రికెటర్లు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ సందర్భంగా (18 సంవత్సరాల్లోపు యువకులు) పెద్ద ఎత్తున పాల్గొనడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తున్నదన్నారు..... ఇప్పటికే అండర్ 15, అండర్ 12 విభాగాల్లో యువ క్రికెటర్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న దాదాపుగా 600 మందికి పైగా యువ క్రికెటర్ల ప్రతిభను పరిశీలించడం జరిగిందని ఇప్పుడు అండర్ 18 సత్యసాయి, అనంతపురం జిల్లా యువ క్రికెటర్ల ప్రతిభను వరిశీలించి మూడవ దశ ఎంపికకు యువ క్రికెటర్లను ఎంపిక చేయడం చేయడం జరుగుతుందని మచ్చ రామలింగారెడ్డి వివరించారు మూడు దశల్లో ఎంపిక పూర్తి అయిన తర్వాత ప్రతి గ్రూపులో ప్రతిభ వున్న యువ క్రికెటర్లను ఎంపిక చేసి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి క్రికెటర్లుగా తయారు చేయాలన్నదే ఆర్డిటి లక్షమని వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని మచ్చ రామలింగారెడ్డి వివరించారు సమావేశం అనంతరం అండర్ 18 సత్యసాయి జిల్లా యువ క్రికెటర్లను మచ్చ రామలింగారెడ్డి కి కమిటీ పరిచయం చేసిన అనంతరం ఎంపిక పోటీలు లాంఛనంగా ప్రారంభించారు

హామీలు ఇవ్వడమే కాదు నిలబెట్టుకుని చూపించాం

-సమర్థవంతమైన స్థానిక పాలన, వేగవంతమైన ప్రగతి

-రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థులను గెలిపించాలి

- ఓటర్లకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపు

- అర్నబ్ తుఫాను సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పనితీరు మరొకసారి కనిపించిందన్న దగ్గుపాటి

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 30 :



కూటమి ప్రభుత్వం హామీలు ఇవ్వడమే కాదు.. వాటిని అమలు చేసి చూపించామని. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేస్తామని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రజలంతా ఈ రెండున్నర ఇళ్లలో ప్రభుత్వం చేసిన మంచిని గుర్తించి కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి సాధించిన చారిత్రాత్మక విజయాలను, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ కాలంలోనే ప్రజా సంక్షేమ పథకాల్లో సరికొత్త విప్లవాన్ని తీసుకువచ్చామన్నారు. "చెప్పాం, చేస్తున్నాం, చేస్తాం" అనే దృఢ నిశ్చయంతో ఎన్డీయే ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు, మెగా డీఎస్సీ సహా ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క మాటను అక్షరాలా నిలబెట్టుకుంటూ వస్తోందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ విధ్వంసకర పాలన వల్ల కుంటువడిన వ్యవస్థలను బాగు చేస్తూనే, అర్హులైన ప్రతి ఒక్కరికీ నిరంతర సంక్షేమం, అభివృద్ధిని అందిస్తున్నామని, రాబోయే రోజుల్లోనూ ఈ ప్రగతి ప్రస్థానం మరింత వేగంగా కొనసాగుతుందని, దీనికి ఎన్డీయే పూర్తిగా కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి, సంక్షేమ పథకాల పంపిణీని మెరుగుపరచడానికి కేంద్ర, రాష్ట్ర, మరియు స్థానిక ప్రభుత్వాల మధ్య సమన్వయం ఎంతో అవసరమని, అందుకే 'ట్రిపుల్ ఇంజిన్ పాలన' కోసం స్థానిక సంస్థల్లో ఎన్డీయే అభ్యర్థుల గెలుపు అవసరమన్నారు. కూటమిలోని మూడు పార్టీల నుంచి యువకులు, సమర్థులైన అభ్యర్థులకు అవకాశాలు కల్పించామన్నారు. స్థానికంగా సాగుతున్న అభివృద్ధి పనులకు ఈ స్థానిక ఎన్నికల ఫలితాలు దిక్సూచిగా మారనున్నాయన్నారు. రాష్ట్రంలో విపత్తులు సంభవించినప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రోజుకు 20 గంటలకు పైగా పని చేస్తూ ప్రాణ ఆస్తి నష్టాన్ని నివారిస్తున్నారన్నారు. ప్రస్తుతం ఎదురైన 'అర్నబ్' తుఫాను ముప్పును ఎదుర్కోవడంలో ప్రభుత్వం చూపిన ముందస్తు సన్నద్ధత, ముఖ్యమంత్రి నిరంతర వర్యవేక్షణ, జిల్లా యంత్రాంగాలతో అహర్నిశలు జరిపిన సమన్వయ చర్యలు అందరూ స్పష్టంగా చూశారన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల భద్రతకు, తక్షణ సహాయక చర్యలకే ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని, బాధితులకు సకాలంలో తగిన సాయం అందించిన విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

అనంతపురం ప్రశాంతంగా ఉండాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

































-- రోడ్ షోలో వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు అనంత, పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, సీపీఐ నేత జగదీష్, మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 30 :

అనంతపురం నగరం ప్రశాంతంగా ఉండాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కోరారు. మేయర్, కార్పొరేటర్ ఎన్నికల్లో వైసీపీ, సీపీఐ అభ్యర్థులకు ప్రజలు పట్టం కట్టాలని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు శుక్రవారం నగరంలోని ఆర్ట్స్ కళాశాల హాస్టల్ వద్ద నుంచి సప్తగిరి సర్కిల్ వరకు వైఎస్ఆర్సీపీ నేతలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనంతపురంలో పరిస్థితి ఎలా ఉందో ప్రజలు ఆలోచించాలని కోరారు. మరోసారి పొరపాటు చేస్తే అనంతపురం కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లిపోతుందని అన్నారు. గత ఎన్నికల సమయంలో వైఎస్ జగన్ కంటే ఎక్కువగా సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక ఉన్న పథకాలను కూడా నిలిపివేశారన్నారు. రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా మార్చేశారని విమర్శించారు. జిల్లా కేంద్రమైన అనంతపురంలో దోపిడీపాలన సాగుతోందన్నారు. కూటమి నాయకులకు డబ్బులు ఇస్తేనే ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు జరుగుతున్నాయని అన్నారు. అనంతపురం మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్‌తో పాటు 60 డివిజన్లలో వైసీపీ అభ్యర్థులను, 2 డివిజన్లలో సీపీఐ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రస్తుతం ఎన్నికల ప్రక్రియ నిరంకుశంగా జరుగుతోందని మండిపడ్డారు. పోరాటాల అనంతపురంలో అరాచకాలు సృష్టించాలని చూస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఆయన అనుచరులు సాగించిన అరాచకాలను ప్రజలు గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. నగరంలో సామాన్యుల నుంచి వ్యాపారుల వరకు ఎవరూ కూడా మనశ్శాంతిగా బతికే పరిస్థితి లేదన్నారు. ఇల్లు కట్టుకోవాలన్నా డబ్బులు ఇచ్చుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయని తెలిపారు. కూటమి అభ్యర్థులను గెలిపిస్తే ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండాపోతుందని అన్నారు. వైఎస్ఆర్సీపీని గెలిపిస్తే జిప్రశాంత అనంతపురంతో పాటు అవినీతిపరులు, దౌర్జన్యకారుల నుంచి రక్షణ కల్పిస్తామని తెలిపారు. ప్రజలను కాపాడుకుంటాం.. కాపలాదారులుగా ఉంటాం అని భరోసా ఇచ్చారు. మేయర్ ఎన్నికల్లో గెలవడానికి ఢిల్లీ నుంచి డబ్బు మూటలతో వస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అన్నదమ్ముల్లా ఉన్న మన మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. కూటమి అభ్యర్థులను గెలిపిస్తే అవినీతికి లైసెన్స్ ఇచ్చినట్టేనని అన్నారు. పోలింగ్ సమయంలో కూటమి నేతల దౌర్జన్యాలకు ఎవరూ భయపడొద్దని, కార్యకర్తలను తాకాలంటే ముందుగా తనను దాటాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ నుంచి కౌంటింగ్ వరకు అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రజలు ధైర్యంగా వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకుడు నరేష్‌రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేసిన జగన్‌కు.. అపద్దవు హామీలు, అరాచక పాలన సాగిస్తున్న చంద్రబాబుకు మధ్య ఈ ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. సుప్రీంకోర్టు జోక్యంతో 19 చోట్ల మళ్లీ నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందంటే కూటమి నాయకులు ఎలాంటి కుట్రలు, అరాచకాలు చేశారో ప్రజలు గమనించాలన్నారు. అనంతపురం మేయర్‌గా రమేష్‌తో పాటు 62 డివిజన్లలో వైసీపీ, సీపీఐ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

సీపీఐ రాష్ట్ర నేత జగదీష్ మాట్లాడుతూ వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్‌గౌడ్‌కు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తెలిపారు. రమేష్ గౌడ్ గెలుస్తాడనే ఢిల్లీలో వణుకు మొదలైందని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పథకాలు ప్రజల హృదయాల్లో నిలిచిపోయినట్లు చెప్పారు. ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని దొడ్డిదారిలో ప్రయత్నాలు జరుగుతున్నాయని, అందరూ కలిసికట్టుగా ఎదుర్కొని రమేష్‌గౌడ్‌ను గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఏ ఇంటికి వెళ్లినా తాము గత ఎన్నికల్లో కూటమికి ఓటు వేసి తప్పుచేశామని చెబుతున్నారని తెలిపారు. సుదీర్ఘమైన రాజకీయ అనుభవం ఉన్న అనంత వెంకటరామిరెడ్డి వంటి లీడర్‌ను పోగొట్టుకున్నామని బాధపడుతున్నారన్నారు. భూగర్భ విద్యుత్ కేబుల్, విమానాశ్రయం అంటూ కూటమి నేతలు అరచేతిలో వైకుంఠం చూపుతున్నారని.. అనంతపురం ప్రజలకు మొదటగా ప్రశాంతత కావాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ గల్లీ నుంచి ఢిల్లీ వరకు లీడర్లను పిలిపించి షో చేస్తున్నారని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా ఉండి అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రి విస్తరణ పనులు ఎందుకు పూర్తి చేయలేకపోయారని ప్రశ్నించారు. అనంతపురంను అవినీతికి కేరాఫ్‌గా మార్చడానికే త్రిబుల్ ఇంజన్ సర్కార్ కావాలని కూటమి నేతలు కోరుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కుల, మతాల మధ్య చిచ్చుపెట్టడానికి వందలాది మందిని అనంతపురం తీసుకొచ్చారని తెలిపారు. ఢిల్లీ అహంకారానికి, అనంతపురం ఆత్మగౌరవానికి జరుగుతున్న ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. వైసీపీ హయాంలో అనంతపురంలో రూ.1200 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తే.. కూటమి వచ్చాక విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నారన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తాము అండగా ఉంటామని, తనను ఆశీర్వదించాలని కోరారు. అన్ని డివిజన్లలో వైఎస్ఆర్సీపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు.

శ్రీ సత్యసాయి జిల్లాలో నవంబర్ 01న మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని అందుబాటులో ఉంచడమైనది

-జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త,అక్టోబర్, 30:



శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని అర్హులైన సర్వీసు ఓటర్లకు మరియు ఎన్నికల విధుల్లో పాల్గొను నిబ్బందికి ఉద్దేశించిన పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోనివారందరికి ఈ ఆదివారం అనగా 01.11.2026న జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోని ఆయా మండల ప్రజా వరిషత్ కార్యాలయాలలో (వీణూా ాాటఅఎవం) ఈ సదుపాయాన్ని అందుబాటులో ఉంచడమైనది. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవడానికి దరఖాస్తు చేసుకున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఎన్నికల విధుల్లో ఉన్న నిబ్బంది మరియు ఇతర అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా యంత్రాంగం కోరింది. తేదీ: 01 నవంబర్ 2026 (ఆదివారం). మయం: ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు. ప్రదేశం: సంబంధిత మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు (వీణూా ాాటఅఎవం). సర్వీసు ఓటర్లు సంబంధిత ఎంపీడీఓ కార్యాలయాలలో ఎన్నికల విధులకు కేటాయించిన ఉత్తర్వులతో ఓటరు గుర్తింపు కార్డు (జ్యూ×జ ఋుతీఎ) లేదా ఇతర అధికారిక గుర్తింపు పత్రాలతో హాజరై, ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేయడమైనది. నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకంగా ఈ ప్రక్రియ నిర్వహించడానికి అన్ని మండల కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు మరియు గట్టి భద్రతను పూర్తి చేయడం జరిగింది.

అనంతపురము లో ఐక్యత చాటిన కూటమి...













-మున్సిపల్ ఎన్నికల చివరి ప్రచారంలో టవర్ క్లాక్ నుంచి గాంధీ బజార్ వరకు కూటమి భారీ బైక్ ర్యాలీ...

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 30 :

కేంద్ర మంత్రి తోఖన్ సాహా, మంత్రి శ్రీ సత్యకుమార్, ఎమ్మెల్యే శ్రీ దగ్గుపాటి, సినీనటుడు శ్రీ బాబు మోహన్ కలిసి ప్రచారంలో పాల్గొన్న జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ శ్రీ టీ.సీ.వరుణ్... తాడిపత్రి బస్టాండ్ గాంధీ సర్కిల్‌లో నిర్వహించిన బహిరంగ సభకు పోటెత్తిన జనసేన, టీడీపీ, బీజేపీ శ్రేణులు... జనసేన నాయకులు, కార్యకర్తల భారీ సమీకరణతో ఉత్సాహంగా సాగిన కూటమి రోడ్ షో... మేయర్ అభ్యర్థి శ్రీ అజేష్ బాబు ని గెలిపిస్తే అనంతపురము అభివృద్ధికి కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని భరోసా ఇచ్చిన కేంద్ర మంత్రి శ్రీ తోఖన్ సాహా... అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీరు, డంపింగ్ యార్డు సమస్యల పరిష్కారానికి కూటమి ప్రత్యేక కార్యాచరణ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయంతో నగర అభివృద్ధికి కృషి చేస్తామని స్పష్టం చేసిన కూటమి నేతలు. . ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ ప్రోత్సాహం...ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు మార్గదర్శకం... ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అనంత నగరాన్ని సమగ్ర అభివృద్ధి చేస్తాం... శ్రీ టి.సి.వరుణ్ ఉద్ఘాటన...

చివరి రోజు మిన్నంటిన కూటమి ప్రచార హోరు













-ప్రచారంలో కేంద్ర మంత్రి తోఖన్ సాహు, మాధవ్ సహా కీలక నేతలు

-ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో భారీ రోడ్ షో

-కూటమి ర్యాలీకి పోటెత్తిన జనసందోహం.. 3పార్టీల్లో జోష్

-మేయర్ అభ్యర్థి ఇస్తున్న ప్రతి హామీకి నాది బాధ్యత.. కేంద్ర మంత్రి తోఖన్ సాహు

-అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కు నిధులు ఇస్తామని ప్రకటన

-మీ ఓటు చాలా విలువైనది.. అనవసరంగా వృథా చేసుకోవద్దన్న బాబు మోహన్

-మేయర్ తో పాటు 62 స్థానాల్లో గెలుస్తామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి


అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 30 :


అనంతపురం నగరంలో చివరి రోజు కూటమి పార్టీల మున్సిపల్ ఎన్నికల ప్రచారం హోరెత్తింది. కూటమి అభ్యర్థుల తరుపున హేమా హేమీలు రంగంలోకి దిగి ప్రచారాలు నిర్వహించారు. శుక్రవారం జరిగిన ప్రచారంలో కేంద్ర సహాయ మంత్రి తోఖన్ సాహు, రాష్ట్ర మంత్రి సత్యకుమార్, పీవీఎన్ మాధవ్,ఎంపీ అంబికా, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ప్రముఖ నటుడు బాబు మోహన్ పాల్గొన్నారు. నగరంలో టవర్ క్లాక్ నుండి గాంధీ బజార్ వరకు వందలాది బైక్‌లతో భారీ రోడ్ షో నిర్వహించారు. నగర రహదారులన్నీ జనసందోహంతో పూర్తిగా స్తంభించిపోయాయి. తాడిపత్రి బస్టాండ్ గాంధీ సర్కిల్ బహిరంగ సభకు కూటమి మూడు పార్టీల శ్రేణులు వేలాదిగా తరలివచ్చారు. సభలో కేంద్ర మంత్రి తోఖన్ సాహు మాట్లాడుతూ బీజేపీ మేయర్ అభ్యర్థి కె. అజేష్ బాబును ఆశీర్వదించడానికి తాను స్వయంగా ఢిల్లీ నుండి వచ్చానని చెప్పారు. అజేష్ బాబు నగర ప్రజలకు ఇస్తున్న ప్రతి హామీని నెరవేర్చే పూర్తి బాధ్యతను ప్రధాని నరేంద్ర మోడీ ప్రతినిధిగా తాను తీసుకుంటున్నానని భరోసా ఇచ్చారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు-పవన్ లతో పాటు ఇక్కడ నగరంలో మేయర్‌ను గెలిపిస్తేనే 'త్రిబుల్ ఇంజన్ సర్కార్' బలం అందుతుందని, తద్వారా పట్టణాల అభివృద్ధి రాకెట్ వేగంతో సాగుతుందని స్పష్టం చేశారు. అనంతపురం దశాబ్దాల కల అయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ డిపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పరిశీలించిందని, దీనిని కచ్చితంగా పూర్తి స్థాయిలో మంజూరు చేయిస్తామని ప్రకటించారు. నగరంలోని ప్రధాన సమస్య అయిన డంపింగ్ యార్డును ఇక్కడి నుండి పూర్తిగా తొలగించి, వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్‌తో శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. నగర సమగ్ర ప్రగతి కోసం 16వ ఆర్థిక సంఘం నిధులను పెద్ద ఎత్తున అనంతపురానికి తీసుకొస్తానని, స్వచ్ఛమైన మరియు సుందరమైన అనంతపురంగా తీర్చిదిద్దుతామని తోఖన్ సాహు గారు హామీ ఇచ్చారు. ప్రముఖ నటుడు బాబు మోహన్ మాట్లాడుతూ ఓటు అనేది ఎంతో విలువైనదని, ప్రజలెవరూ తమ అమూల్యమైన ఓటును అమ్ముకోవద్దని, వృథా చేసుకోవద్దని పిలుపునిచ్చారు. తాను ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో, నటుడిగా హాస్యాన్ని పండించి జనాన్ని నవ్వించాను తప్ప ప్రజలను ఎప్పుడూ మోసం చేయలేదన్నారు. బీజేపీ వైపు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల అండ ఉందని, మరి ఒంటరిగా మిగిలిపోయిన వైసిపి వైపు ఎవరున్నారని ప్రశ్నించారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంతోనే దేశం, రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమని, ఓటర్లంతా ఆలోచించి కూటమికి పట్టం కట్టాలని కోరారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రచారానికి ప్రజల నుండి వస్తున్న అపూర్వ స్పందన చూస్తుంటే కూటమి చారిత్రాత్మక విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గత రెండున్నరేళ్ల కూటమి పాలనలో అనంతపురం నగరంలో రూ. 350 కోట్లతో రికార్డు స్థాయిలో రోడ్లు, డ్రైనేజీలు వంటి మౌలిక వసతులు కల్పించి, గత 15 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించామన్నారు. గత వైసిపి ప్రభుత్వం చేసిన రూ. 10 లక్షల కోట్ల అపారమైన అప్పుల వల్లే గతంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయని మండిపడ్డారు. ప్రస్తుతం రూ. 107 కోట్ల కేంద్ర నిధులతో నగర తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కార ప్రాజెక్ట్ పనులు చేపట్టామని చెప్పారు. అమృత్ తాగునీటి పథకం ద్వారా ప్రతి ఇంటికీ సురక్షితమైన నీటిని సరఫరా చేస్తామని, అనంతసాగర్ చెరువుకట్టను వాకింగ్ ట్రాక్, లైటింగ్‌తో అద్భుతమైన ట్యాంక్ బండ్‌గా సుందరీకరిస్తామన్నారు. డంపింగ్ యార్డును తొలగించి అక్కడ ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్ మరియు నైట్ పార్కు తెస్తామని, ప్రతి ఇంటికీ పైప్‌లైన్ ద్వారా వంట గ్యాస్ అందిస్తామని వివరించారు. నడిమి వంకతో పాటు ఇతర వంకలకు సైడ్ వాల్స్ నిర్మించి ముంపు సమస్యకు శాశ్వత చెక్ పెడతామన్నారు. నగరంలోని ప్రముఖ కూడళ్లలో వట్టిక్ టాయిలెట్లతో పాటు, మహిళల కోసం ప్రత్యేకంగా పింక్ టాయిలెట్లను' మరియు కాలుష్య నివారణ కోసం ఈవీ చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు, డిజిటల్ లైబ్రరీలు నిర్మించి యువతకు ఉపాధి కల్పిస్తామని, నగర ప్రజల భాగస్వామ్యంతో ప్రత్యేక అభివృద్ధి కమిటీని వేసి పారదర్శక పాలన అందిస్తామన్నారు. బీజేపీ మేయర్ అభ్యర్థి కె. అజేష్ బాబు గెలిస్తే ఢిల్లీ చూపు నిరంతరం అనంతపురం వైపే ఉంటుందని, మేయర్ అభ్యర్థితో పాటు 62 స్థానాల్లో కూటమి అభ్యర్థులందరినీ గెలిపించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మేయర్ అభ్యర్థి సి.రమేష్ తో పాటు కార్పొరేటర్లను గెలిపించండి....

-ఎన్నికల ప్రచారంలో అనంత, మేయర్ అభ్యర్థి సి.రమేష్.

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 30 :





19, 53, 39వ డివిజన్ లలో మేయర్ అభ్యర్థి సి.రమేష్, కార్పొరేటర్ అభ్యర్థులు సుకేశ్, రహంతుల్లా, సాకే చంద్రశేఖర్ లతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన పార్టీ జిల్లా అధ్యక్షులు చిన్నంవల్లి హైస్కూల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సామాగ్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ శుక్రవారం సాయంత్రం ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా, పారదర్శకంగా జరగాలనే లక్ష్యంతో చిన్నంవల్లి హైస్కూల్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి శ్యామ్ ప్రసాద్ అధికారులతో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు సిద్ధం చేసిన ఈవీఎం లు, వీవీప్యాట్లు, ఇండెలబుల్ ఇంక్, బ్యాలెట్ బాక్సులు, కంట్రోల్ యూనిట్లు మరియు ఇతర ముఖ్యమైన ఎన్నికల సామాగ్రి సరఫరా ప్రక్రియను ఆయన క్షేత్రస్థాయి పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ స్టేషన్లకు సామాగ్రిని తీసుకెళ్లే సమయంలో పోలింగ్ సిబ్బంది (ప్రొసైడింగ్ ఆఫీసర్లు, సహాయక సిబ్బంది) చెక్‌లిస్ట్ ఆధారంగా ప్రతి సామగ్రి సరిగా ఉందో లేదో సరిచూసుకోవాలని ఆదేశించారు. ఈవీఎంల రవాణా అత్యంత భద్రతా ప్రమాణాల నడుమ జరగాలని, రూట్ ఆఫీసర్లు, రవాణా బృందాలు మరియు పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న వెంటనే మైక్రో అబ్జర్వర్లు మరియు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో అవసరమైన ముందస్తు చర్యలు పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ఎలాంటి అనిశ్చితికి చోటులేకుండా శాంతియుతంగా ఎన్నికలు పూర్తి అయ్యేలా బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ,పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు,తహసీల్దార్, అధికారులు,మరియు ఎన్నికల నిర్వహణ సిబ్బంది పాల్గొన్నారు.అనంత వెంకటరామిరెడ్డి. ? అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన స్థానిక ప్రజలు ? ప్రజలతో మమేకమవుతూ ఈ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరిన అనంత వెంకటరామిరెడ్డి. ? ఇంటింటికీ వెళ్లి గత ఐదేళ్ల పాలనను, ఈ రెండున్నరేళ్ల పాలనను వివరించిన నాయకులు ? చంద్రబాబు ఇచ్చిన హామీలు..అమలు చేయని వైనాన్ని, నిత్యావసర సరుకుల ధర పెరుగుదలను గుర్తు చేసిన నాయకులు. ? అనంతపురం అభివృద్ధి వైయస్సార్ సీపీ తోనే సాధ్యం అంటూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తే అనంతపురం నగరాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామన్న మేయర్ అభ్యర్థి సి.రమేష్

ఘనంగా జరిగిన ముత్యాలమ్మ అమ్మవారీఒడి బియ్యం కార్యక్రమం

-సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో 54 శుక్రవారాలు జరగతున్న ఒడిబియ్యం కార్యక్రమం ఆదర్శనగర్ నగర్ లోకల శ్రీ నసనకోట ముత్యాలమ్మ దేవాలయంలో ఘనంగా జరిగింది.







అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 30 :

పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని లలితా సహస్రనామ పారాయణం నిమ్మకాయ , దీపాలతో పూజ ఖడ్గమాల , మణిదీప వర్ణన, కనకదార శోత్రంమొదలగు పూజలు నిర్వహించారు. అనంతరం భాద్రపద మాసం నాల్గవ శుక్రవారం పురస్కరించుకొని శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఓడి బియ్యం పెట్టీనారు. 54 వారాలకు ఆర్థిక సహాయాన్ని శ్రీమతి రుక్మిణి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ మాతృమూర్తి ఆర్థిక సాయం అందిస్తున్నారు .ఆలయ నిర్వాకులు, కార్యక్రమాన్నిధర్మకర్త శాస్తోతంగానిర్వహించినారనీ సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవకర్త రుక్మిణి,శ్యామల ,ప్రవన్న, జ్యోతిర్మయి, లక్ష్మి, జ్యోతి సాయి ట్రస్ట్ బృందం రాఘవేంద్ర, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



సాకే చంద్రశేఖర్ 39వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి అనంతపురం అర్బన్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 30 :



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మేయర్ అభ్యర్థి సి.రమేష్ తో పాటు కార్పొరేటర్లను గెలిపించండి....




















-ఎన్నికల ప్రచారంలో అనంత, మేయర్ అభ్యర్థి సి.రమేష్.

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 30 :

19, 53, 39వ డివిజన్ లలో మేయర్ అభ్యర్థి సి.రమేష్, కార్పొరేటర్ అభ్యర్థులు సుకేశ్, రహంతుల్లా, సాకే చంద్రశేఖర్ లతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి. అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన స్థానిక ప్రజలు ప్రజలతో మమేకమవుతూ ఈ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరిన అనంత వెంకటరామిరెడ్డి.

ఇంటింటికీ వెళ్లి గత ఐదేళ్ల పాలనను, ఈ రెండున్నరేళ్ల పాలనను వివరించిన నాయకులు చంద్రబాబు ఇచ్చిన హామీలు..అమలు చేయని వైనాన్ని, నిత్యావసర సరుకుల ధర పెరుగుదలను గుర్తు చేసిన నాయకులు. అనంతపురం అభివృద్ధి వైయస్సార్ సీపీ తోనే సాధ్యం అంటూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తే అనంతపురం నగరాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామన్న మేయర్ అభ్యర్థి సి.రమేష్

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710